: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం
20-10-2025
సోమవారం సంపుటి: 31
సంచిక: 259 పేజీలు: 8
వెల: 6.50



## శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా వార్త కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 22వ తేదీ బుధవారం.

### మహిళలకు ఉచితంగా

# ఆరోగ్య పరీక్షలు



## రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

### 'సఖి సురక్ష హెల్త్‌కేర్ స్క్రీనింగ్' అమలు

### మొదటి దశ శ్రీకాకుళంలో శ్రీకారం

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు శుభవార్త చెప్పింది. పట్టణాల్లోని మహిళల ఆరోగ్య సంరక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం 'సఖి సురక్ష హెల్త్‌కేర్ స్క్రీనింగ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని మొదలుపెట్టనుంది.
ఈ ప్రాజెక్టును తొలి దశలో శ్రీకాకుళం జిల్లాలో అమలు చేయనుంది. అక్టోబరు 28 నుంచి నవంబరు 19 వరకు వివిధ పట్టణాల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 35 ఏళ్లు దాటిన పొదుపు మహిళలకు 16 రకాల ఆరోగ్య పరీక్షలు చేయబోతున్నారు. మధుమేహం, బిపి, గుండె జబ్బులు, థైరాయిడ్, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుంది.
ఇటీవల నగరాల్లో నివసించే మహిళల్లో జీవనశైలి కారణంగా పెరుగుతున్న వ్యాధులు ప్రభుత్వానికి ఆందోళన కలిగించాయి. దీంతో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆరోగ్యపరంగా బలంగా ఉండాలన్న ఉద్దేశంతోనే సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో సుమారు రెండు వేల మంది మహిళలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు. స్థానిక వైద్య బృందాలు, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీకాకుళంలో అక్టోబర్ 28, 29, నవంబర్ 1, 2 తేదీల్లో, >>2

# ఎఐకి చిరునామా ఎపి



ఆదివారం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

### విశాఖ భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు మేధోమథనం

### దావోస్ తరహాలో పారిశ్రామిక చర్చలు

### పాల్గొననున్న ప్రపంచ దిగ్గజ కంపెనీలు

### సంపద సృష్టికి గొప్ప అవకాశం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని కృత్రిమ మేధ(ఎఐ)కి చిరునామాగా మారుద్దామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ యేడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని సిఎం చంద్ర బాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధో మథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సిఎం ఆదేశించారు. సిఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.
ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఇడిబి అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సిఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సిఎం స్పష్టం చేశారు. ఎఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు.
లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పి4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని >>2



ఆదివారం విజయవాడలో సతీమణితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# సామాన్యుల జీవితాల్లో ఇది అద్భుత దీపావళి

### పండుగ వేడుకల్లో సతీమణి భువనేశ్వరితో కలిసి పాల్గొన్న సిఎం చంద్రబాబు

### వీధి వ్యాపారులు, దుకాణదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొన్న సిఎం

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్య, మధ్యతరగతి వర్గాల జీవితాల్లో ఈ ఏడాది దీపావళి అద్భుతమై ఘటనగా నిలుస్తోందని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్ దగ్గర దీపావళి వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో సిఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. అక్కడ నుంచి ఆకాశంలో దీపావళి పటాసుల అద్భుతాలను గమనించి అబ్బురపడ్డారు. తన పక్కనే అనాథ పిల్లలను కూర్చోపెట్టుకుని, వారి ముచ్చటించారు. వారికి బాణా సంచా అందజేసారు. ఉత్సవాల సందర్భంగా ప్రదర్శించిన సంప్రదాయక నృత్య రూపకాలను తిలకించారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలనుద్దేశించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జిఎస్టీ సంస్కరణ ఉత్సవాలు దసరానుంచి ప్రారంభించి దీపావళి వరకూ నిర్వహిస్తున్నామన్నారు.

# పెట్టుబడుల వృద్ధికే ఆస్ట్రేలియా పర్యటన



ఆదివారం ఆస్ట్రేలియాలో అక్కడి పెట్టుబడిదారులతో ముచ్చటిస్తున్న మంత్రి నారా లోకేష్

### సిడ్నీలో ఆస్ట్రేలియా-ఇండియా సిఇఒ ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కేతో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంపద సృష్టితో పాటుగా, ఆర్థిక బలోపేతం చేయడమే ప్రభుత్వ కీలక లక్ష్యమని ఎపి మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. తన ఆస్ట్రేలియా పర్యటన లక్ష్యమదేనన్నారు. ఆస్ట్రేలియా-ఇండియా సిఇఒ ఫోరంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యత పెరగనుంది. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రప్పించేందుకు మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో పలు కీలక సమావేశాలు నిర్వహించారు. సిడ్నీలో ఆస్ట్రేలియా ఇండియా సిఇఒ ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కేతో సమావేశమైన మంత్రి లోకేశ్, ఆంధ్రప్రదేశ్‌ను స్టేట్ ఎంగేజ్‌మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలు, ముఖ్యంగా ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఉన్న ప్రత్యేకతలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ భారత్‌లోని వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, ఇక్కడి పారిశ్రామిక మౌలిక వసతులు, శ్రామిక నైపుణ్యం, పోర్ట్ ఆధారిత కనెక్టివిటీ పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉన్నాయని అని లోకేశ్ తెలిపారు.
ఎపి ప్రభుత్వం, ఎపి ఇడిబి సిఐఐ బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా త్వరలో ఆస్ట్రేలియా ఎపిసిఇఒ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనుందని లోకేశ్ తెలిపారు. ఈ సమావేశానికి ఫోరంనుంచి పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తదుపరి సిఇఒల ఫోరం సెషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కి భాగస్వామ్యం కల్పించాలని, ఆ సమావేశంలో రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని లోకేష్ పేర్కొన్నారు.
**ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ గేట్‌వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా:**
వాణిజ్యపెట్టుబడి అజెండాలో 'ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ గేట్‌వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై ఉమ్మడి నివేదికకు అవకాశం కల్పించాలని లోకేశ్ ఫోరంకు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత తూర్పు తీరానికి గేట్‌వేగా అభివర్ణిస్తూ, కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులకు తగిన కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. 'ఈ క్లస్టర్లలో ఎనర్జీ, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో సహకారాన్ని విస్తరించగల >>2

## పార్టీ ద్రోహులను శిక్షించండి.. 3లో

### మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేశారు

### -మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్

### పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో

# భారీ పేలుడు

### నలుగురికి తీవ్ర గాయాలు

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబరు19 ప్రభాతవార్త:** దీపావళి సందర్భంగా స్థానిక పుర ప్రజలందరూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదిస్తుండగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనుకోని సంఘటన సంభవించింది. వివరాల్లోకి వెళితే అకస్మాత్తుగా ఆదివారం సాయంత్రం విజయనగరం నుండి పార్వతీపురం వచ్చే బస్సులో బాణసంచా సామాగ్రిని పార్సెల్ రూపంలో ఏఎన్ఎల్ కొరియర్ పార్శిల్ సర్వీస్‌కు రవాణా చేయడం జరిగింది. బస్సు పార్వతీపురం చేరుకోగానే, ఎప్పటి క్రమంలో పార్శిల్ సర్వీస్ కేంద్రం వద్ద దింపగానే, హఠాత్తుగా ఓ పార్శిల్‌లో (బాణసంచా సామాగ్రి) పేలుడు సంభవించడంతో స్థానికులు, ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సందర్భంగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి . క్షతగాత్రులు స్థానిక మహంతి వీధి స్క్రాప్ కొట్టులో డ్రైవర్ కింతలిరమేష్(42), బస్సు డ్రైవర్ తెర్లి రవి(46)లను విశాఖపట్నం కెజిహెచ్ హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. నర్సిపురం రెడ్డి రమేష్ ఆర్టిసి కాంప్లెక్స్‌లో కళాసు, బోనేల సుందర్ ఉన్నారని తెలియ వచ్చింది. ఈ పార్సిల్ >>2

### మైనారిటీల సంక్షేమానికి

# ప్రత్యేక కార్యాచరణ



ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సిసిసి అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న మంత్రి ఫరూక్ తదితరులు

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లడం ద్వారా ముస్లిం మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ నగరం లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో సిసిసి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌తో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుకు ఎంతో ప్రాధాన్యతఉందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా, అన్ని రంగాలలో ముస్లింలు ముందంజ వేయడానికి, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కార్యోన్ముఖులుగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టి కోసం విరివిగా రుణ సదుపాయాలను అందించడం జరుగుతుందని అన్నారు. విద్యాపరంగా ఉన్నత కోర్సులకు, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల సమయంలో ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు, ఉర్దూ భాషాభివృద్ధికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల >>2





ఆదివారం విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులతో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు

# జిఎస్టీ తగ్గింపుతో చిరు జీవితాల్లో వెలుగులు

## విజయవాడలోని బీసెంట్ రోడ్‌లో వ్యాపారాలను పరిశీలించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** జిఎస్టీ తగ్గింపుతో చిరు జీవితాల్లో వెలుగులు నిండాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నగరంలోని ప్రధాన వ్యాపార కూడలి బీసెంట్ రోడ్డులో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. జిఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల మేరకే వస్తువులను ప్రజలకు విక్రయిస్తున్నారా అని అడిగిన సిఎం పన్ను తగ్గింపుతో దసరా దీపావళి పండుగలకు విక్రయాలు ఏ మేరకు పెరిగాయని వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. బీసెంట్ రోడ్డులో దీపావళి ప్రమిదలు విక్రయిస్తున్న మహిళతో మాట్లాడి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. జిఎస్టీ సంస్కరణల అనంతరం వారికి కలుగుతున్న ప్రయోజనాల గురించి ఆరా తీశారు. జిఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల మేరకే వస్తువులను ప్రజలకు విక్రయిస్తున్నారా? అని సిఎం అడిగి తెలుసుకున్నారు. పన్ను తగ్గింపుతో దసరా దీపావళి పండుగ లకు విక్రయాలు ఏ మేరకు పెరిగాయని కూడా సిఎం చంద్రబాబు వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు.

# ఎఐకి చిరునామా ఎపి

>> సిఎం స్పష్టం చేశారు.

**అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సు**

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఎపిలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటి కంపెనీలు ఎపిలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సిఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సిఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తంచేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సిఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సిఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఎపిలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సిఎం దిశానిర్దేశం చేశారు.

## పాకిస్థాన్‌కు మద్దతు ప్రభావం

# తుర్కియే, అజర్‌బైజాన్‌కు తగ్గిన భారత్ పర్యాటకులు

**అంకారా, అక్టోబరు 19:** ఆపరేషన్ సిందూర్ వేళ తుర్కియే, అజర్‌బైజన్ దేశాలు పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చినందుకు ఆ దేశాల పర్యాటక రంగంపై ప్రతికూల ప్రభావం పడింది. భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్లే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. తాజా గణాంకాల ప్రకారం అజర్ బైజన్‌కు వెళ్లే భారతీయుల సంఖ్య 56 శాతంతగ్గగా.. తుర్కియేకు అది 33.3 శాతంగా నమోదైంది. కొన్నేళ్ల నుంచి ఇరు దేశాలు భారత్‌లో భారీ ప్రచారంచేసి పర్యాటకులను ఆకర్షిం చాయి. దీంతో పెద్ద సంఖ్యలో భారతీయులు అక్కడికి వెళ్లడం మొదలుపెట్టారు. మరోవైపు ఆయా ప్రాంతాలకు డైరెక్ట్ ఫ్లైట్లు ఉండటం కూడా దీనిని పెంచింది. అజర్‌బైజన్ ప్రభుత్వ టూరిజం బోర్డు భారత మార్కెట్‌ను కీలకంగా ఇప్పటికే గుర్తించింది. ఈ క్రమంలో మేలో పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేసినప్పుడు తుర్కియే, అజర్‌బైజన్‌లు బహిరంగంగానే ఇస్లామాబాద్‌కు మద్దతు తెలిపాయి. తుర్కియే ఆయుధ నిపుణులు, వ్యూహకర్తలు పాకిస్థాన్‌కు చేరుకొని యుద్ధంలో ప్రత్యక్ష సాయం చేసినట్లు ప్రచారం జరిగింది. మే నుంచి రెండు దేశాలకు బుకింగ్స్‌ను పర్యాటకులు రద్దు చేసుకున్నారు. నాటి నుంచి సందర్శకుల సంఖ్య క్రమంగా తగ్గిపోతూ వస్తోంది. భారత్‌కు చెందిన ట్రావెల్ సర్వీస్ ప్రొవైడర్లు కూడా ఈ దేశాలకు బుకింగ్స్‌ను నిలివేసి నిరసన వ్యక్తం చేశారు. ఇక మేక్ మై ట్రిప్, ఈజ్ మై ట్రిప్ వంటి సంస్థలు ఆ దేశాలకు అవసరమైతేనే ప్రయాణం చేయాలని పర్యాటకులకు సూచనలు కూడా ఇవ్వడం గమనార్హం. మే వరకు అజర్‌బైజన్‌కు వెళ్లే భారతీయుల సంఖ్య యేటా 33 శాతం వృద్ధి చెందుతూ వచ్చింది. కానీ, ఆ తర్వాత నాలుగు నెలల్లో ఒక్కసారిగా 56 శాతం పతనమైంది. సాధారణంగా ఆ నాలుగు నెలల్లో లక్ష వరకు ఉండాల్సిన పర్యాటకుల సంఖ్య 44 వేలకు పడిపోయింది. ఆపరేషన్ సిందూర్‌కు ముందు నాలుగు నెలల్లో ఆ దేశానికి 81 వేల మంది భారతీయులు వెళ్లారు. ఇక మే నుంచి ఆగస్టు వరకు తుర్కియేకు వెళ్లే భారతీయుల సంఖ్య మూడో వంతు తగ్గింది. ఈ సీజన్‌లో గతేడాది 1.36 లక్షల మంది సందర్శించగా.. ఈసారి 9,400కు పరిమితమైంది.

# ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

>> ఆమదాలవలసలో నవంబరు 3, 4న, పలాస- కాశీబుగ్గలో నవంబరు 14, 15, 17న, ఇచ్ఛాపురంలో నవంబరు 18, 19న వైద్య పరీక్షలు చేయనున్నారు.

**పరిశ్రమలకు ప్రోత్సాహకాలు**

పరిశ్రమలకు మద్దతుగా, వ్యాపారాలకు ఎపిని గమ్యస్థానంగా నిలిపేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పరిశ్రమలకు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ విడుదలకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.1500 కోట్ల పారిశ్రామిక రాయితీల విడుదలకు ఆదేశించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ అంశంలో అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆంధ్రప్రదేశ్ ప్రగతిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో కీలక నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో చిన్న, మధ్య తరహా వ్యాపారులకు భారీ ఊరట లభించినట్లయింది. పేదలకు సంక్షేమ పథకాలు, పెట్టుబడులతో ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక చెల్లింపులు, వ్యాపారస్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్‌లో భారీ పేలుడు

>> విజయనగరం నుండి పార్వతిపురంకి బుక్ చేయడం జరిగింది. పార్శిల్‌ను స్థానిక ఎఎన్ఎల్ సర్వీస్ వద్ద దించిన తర్వాత ఈ సంఘటన సంభవించింది. పేలుడు సంభవించిన ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సబ్ డివిజన్ అధికారి అంకిత సురానలతో కలిసి సందర్శించారు. ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తు చేసి, ప్రజలు ప్రయాణించే బస్సులలో పార్సిల్ సర్వీసు ద్వారా నిషేధిత మందు గుండు సామాగ్రి బుక్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. క్షతగాత్రులను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పరామర్శించి సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జరిగిన మందు గుండు సామాగ్రి పేలుడు సంఘటన దురదృష్టకరమని అన్నారు. పార్సిల్ సర్వీసులో ప్రమాదకరమైన మందు గుండు సామాగ్రి బుక్ చేయడం సరికాదని అన్నారు. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రత్యేక కార్యాచరణ

>> నిర్వాహకుల బృందాన్ని మంత్రి ఫరూక్ అభినందించారు. కంపానియన్ సంస్థ సేవలను ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు, కడప ప్రాంతాలలో కూడా విస్తరింప చేయాలని మంత్రి సూచించారు. ముస్లింలు అన్ని రంగాలలో రాణించడానికి వీలు కలిగించే అన్ని కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ముస్లిం సామాజిక వర్గానికి విద్య, క్రీడలు, వ్యాయామం తదితర రంగాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్, ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా కంపానియన్ షిప్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రంలో ముస్లిం సమాజం తరఫున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారి ప్రతిభను జనాల్లోకి తీసుకొని వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో కూడా కంపానియన్ షిప్ సంస్థ నిర్వహిస్తుందని సిసిసి అవార్డుల నిర్వాహకులు షబ్బీర్, సిరాజ్,మన్సూర్ పేర్కొన్నారు.

**రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మంత్రి ఫరూక్**

దీపావళి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, ఇలా అన్ని రంగాలు చీకట్లో మగ్గిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడుల వరద, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఎపిలో అడుగు పెట్టడం, రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులందరిసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వెలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తాజాగా ఉద్యోగులకు డిఎ, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఊరట నిచ్చే ఎన్నో నిర్ణయాలను, పారిశ్రామిక ప్రగతికి ఆర్థిక ప్రోత్సాహకాలను దీపావళి ముందు రోజే కూటమి ప్రభుత్వం ప్రకటించడం, ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తున్నదని, ప్రతి ఒక్కరు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# పెట్టుబడుల వృద్ధికే ఆస్ట్రేలియా పర్యటన

>> మని విశ్వసిస్తున్నాం' అని లోకేష్ అన్నారు.

నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 'పార్టనర్‌షిప్ సమ్మిట్2025'కు ఆస్ట్రేలియాఇండియా సిఇఒ ఫోరంను నాయకత్వ బృందంతో కలిసి పాల్గొనాలని లోకేష్ ఆహ్వానించారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్ర పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల సహకారం, టెక్నాలజీ మార్పిడి అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం డైరెక్టర్ జోడి మెక్కే మాట్లాడుతూ, '2012లో భారత్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రుల నేతృత్వంలో ఈ ఫోరంను ప్రారంభించాం. ఇరుదేశాల అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఈ వేదికలో భాగస్వాములుగా ఉన్నారు,' అని అన్నారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసల వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యం 48.4 బిలియన్ల డాలర్లకు చేరిందని, ద్వైపాక్షి క సహకారాన్ని పెంచేందుకు సీఐఐతో కలిసి విధానపరమైన మద్దతు అందిస్తున్నామని తెలిపారు.

# కరేబియన్ నౌకను పేల్చివేసిన అమెరికా సైన్యం

**వాషింగ్టన్, అక్టోబరు 19:** కరేబియన్ సముద్రంలో కలకలం రేగింది. అమెరికా తీరం వైపు భారీగా మాదకద్రవ్యాలతో వస్తున్న ఓ సెమీసబ్‌మెర్సిబుల్ నౌకను అమెరికా సైన్యం బాంబులతో పేల్చివేసింది. అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కీలక మార్గంగా ఉన్న ఈ ప్రాంతంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు స్మగ్లర్లు అక్కడికక్కడే మరణించారు. ఈ దాడిద్వారా సుమారు 25,000 మంది అమెరికన్ల ప్రాణాలను కాపాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఘటనపై తన అధికారిక సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ స్పందించారు. "అమెరికాలోకి ప్రాణాంతకమైన ఫెంటానిల్, ఇతర మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్న భారీ సబ్‌మెరైన్‌ను మన సైన్యం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ నాకు ఎంతో గర్వకారణం. ఒకవేళ ఈ నౌక మన తీరానికి చేరి ఉంటే దాదాపు 25,000 మంది అమాయక అమెరికన్లు ప్రాణాలు కోల్పోయేవారు. ఈ దాడిలో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ ఎక్స్‌లో విడుదల చేసింది. ఆ వీడియోలో, సముద్ర జలాల్లో వేగంగా ప్రయాణిస్తున్న సెమీసబ్‌మెర్సిబుల్‌పై అమెరికా హెలికాప్టర్ల నుంచి బాంబులు వర్షంలా కురవడం, అనంతరం అది పేలిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. గురువారం జరిగిన ఈ ఆపరేషన్ తర్వాత, నౌక శకలాలనుంచి ప్రాణాలతో బయటపడిన ఇద్దరిని యూఎస్ దళాలురక్షించి, తమ యుద్ధ నౌకకు తరలించాయి. పట్టుబడినవారిలో ఒకరు ఈక్వెడార్,మరొకరు కొలంబియా దేశస్థులని అధికారులు ధ్రువీకరించారు. వారిని విచారణ నిమిత్తం స్వదేశాలకు పంపిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌నుంచి కరేబియన్ ప్రాంతంలో అమెరికా ఇలాంటి ఆపరేషన్లు చేపట్టడం ఇది ఆరోసారి.



జుబిన్ గార్గ్ స్మృత్యర్థం గువాహతిలో నిర్వహిస్తున్న 'అఖండ్ థియోనామ్' కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు

# మోడీ పర్యటనలో భద్రతాలోపం!

## ప్రధాని భద్రతా వలయంలోకి అనధికార వ్యక్తులు

## ఆలస్యంగా గుర్తింపు... ధ్రువీకరించని పోలీసులు

**కర్నూలు, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటనలో భద్రతా వైఫల్యం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీశైలంలోని సున్నిపెంట హెలిపాడ్‌లో ప్రధాని మోడీకి వీడ్కోలు పలికే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇతరుల పేర్లతో ఉన్న పాస్‌లతో ఇద్దరు వ్యక్తులు ప్రధాని భద్రతా వలయంలోకి వచ్చారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, నిందితులిద్దరూ.. విఐపి పాసులు దక్కించుకుని.. వాటిని ట్యాంపరింగ్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఘటనపై వివరాలను పోలీసులు అధికారికంగా ధ్రువీకరించడం లేదు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. 2022లో పంజాబ్‌లో ఆందోళనకారులు రహదారిని నిర్బంధించారు. దీంతో ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లైఓవర్‌పై చిక్కుకుపోయారు. దీంతో మోడీ తన పర్యటన రద్దు చేసుకోవాల్సి వచ్చింది. అయితే ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పట్లో ఈ ఘటన పెద్ద రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే.

## రాష్ట్ర ప్రజలకు సిఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీపావళి ప్రాశస్త్యాన్ని తెలియచెబుతూ సిఎం చంద్రబాబు, రాష్ట్రం ప్రగతి పథంలో ప్రకాశించాలని ఆకాంక్షించారు. 'దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్,దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే,పరబ్రహ్మగా భావించే దీపాన్ని ఆరాధించే పవిత్ర దినం అయిన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీకృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు డిసిఎం పవన్ దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదివారం తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకునే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని పవన్ తన దీపావళి సందేశంలో పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

20-10-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
చతుర్దశి మ.3.47
హస్త రా.8.18
వర్జ్యం : తె.5.12-ఉ.6.58
దు.మ.12.17-మ.1.04, 2)మ.2.37-3.24
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** బంధువులకు సంబంధించిన వ్యవహారాలు పర్యవేక్షించవలసి వస్తుంది.

**వృషభం:** ఇతరుల కార్యకలాపాలు, వారికి సహాయసహకారాలు అందించటంతోటే కాలం గడుస్తుంది.

**మిథునం:** మీ గురించి మీరు శ్రద్ధ తీసుకోవడానికి మాత్రం సమయం సరిపోదు.

**కర్కాటకం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పెద్దలు, అనుభవజ్ఞుల సలహాలు కూడా పాటించండి.

**కన్య :** కోర్టు కేసుల నుండి బయట పడుతారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**తుల :** రెండు, మూడు విధాలుగా ధనలాభం పొందుతారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్తు కొనుగోలు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులు పరిచయమై మీరు సహాయం అందిస్తారు.

**మకరం:** అవకాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** రాజకీయ రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం :** పురోభివృద్ధిలో కొంత ప్రతికూల పరిస్థితి చోటు చేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### వారం - వర్జ్యం

21-10-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
● అమావాస్య సా.5.56
చిత్త రా.10.59
వర్జ్యం : తె.5.16-ఉ.7.03
దు.ఉ.8.22-9.09,
2) రా.10.24-11.11
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంత ప్రయాణాలు, నూతన పెట్టుబడులు కొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో స్తబ్ధత నెలకొంటుంది. ప్రయాణాలు.

**మిథునం:** ఆర్థికంగా చెప్పకోదగిన ఒడుదుడుకులుండవు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** అన్నీ ప్రతికూలంగా ఉన్నా సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** ఆస్తి తగాదాలు చికాకు కలిగిస్తాయి. సంతాన రీత్యా సంతృప్తిని పొందుతారు.

**కన్య :** జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం పొందుతారు.

**తుల :** పట్టుదలతో ముందుకు సాగి పనులు చక్కబెట్టుకుంటారు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకంటాయి.

**మకరం:** ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజయవాడ పరిధిలో కృష్ణానదిపై రెండు ఆరు వరుసల వంతెనలు!

## ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టు పనులు వేగవంతం

### ప్రాజెక్ట్ నిర్మాణ అంచనా వ్యయం రూ.24,791 కోట్లు

### రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ.3,117 కోట్ల భారం



**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి. విజయవాడ పరిధిలో కృష్ణానదిపై రెండు ఆరు వరుసల వంతెనలు నిర్మించనున్నారు. మొదటి వంతెన మున్నలూరు వద్ద 3.15 కిలోమీటర్ల మేర, రెండవ వంతెన మున్నంగి వద్ద 4.8 కిలో మీటర్ల మేర ఉంటుంది. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది. రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో ఔటర్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మించేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోన్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది.. ఈ ప్రాజెక్ట్ కోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ)సవివర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్)ను సిద్ధం చేసి, ఆమోదం కోసం ఢిల్లీ ప్రధాన కార్యాలయానికి పంపింది. ప్రాజెక్ట్ మొత్తం వ్యయాన్ని రూ.24,791 కోట్లుగా అంచనా వేశారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పొడవు 158 కిలోమీటర్లు కాగా, అమరావతి ఓఆర్ఆర్ 190 కిలోమీటర్లతో దానికంటే పెద్దది కానుంది. ఇది రాజధానిప్రాంత అభివృద్ధిలో కీలకంగా మారనుంది. ఎన్‌హెచ్ఏఐ రూపొందించిన ప్రణాళిక ప్రకారం, అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణాన్ని 12 ప్యాకేజీలుగా విభజించి చేపట్టనున్నారు. ప్రతి ప్యాకేజీని వేర్వేరు దశల్లో టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించనున్నారు. ఈ రింగ్‌రోడ్ మొత్తం ఆరు వరుసల ప్రధాన మార్గంతో, రెండు వైపులా సర్వీస్ రోడ్లు కలిపి నిర్మించనున్నారు. ప్రతి వైపు రెండు వరుసల సర్వీస్ రోడ్లు ఉండటం మొత్తం పది వరుసల రహదారి నిర్మాణం అవుతుంది. ఓఆర్ఆర్ కోసం 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేపట్టనున్నారు. మొత్తం 190 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ జరుగుతోంది. ఈ భూసేకరణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,000 కోట్లు భరిస్తుందని హామీ ఇచ్చింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లు కాగా, అందులో రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ.3,117 కోట్ల భారం పడనుంది. భూసేకరణ, సదుపాయాల ఏర్పాటు వంటి అంశాల్లో రాష్ట్రం సహకరిస్తుంది. ప్రాజెక్ట్ ఆమోదం పొందిన వెంటనే దశలవారీగా 12 ప్యాకేజీలుగా నిర్మాణం కొనసాగనుంది. డీపీఆర్‌లోని అన్ని ప్రతిపాదనలను ఎన్‌హెచ్ఎఐ ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో రాజధాని పరిసర ప్రాంతాలకు ఉత్తమ రహదారి కనెక్టివిటీ లభించనుంది. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే రాజధాని రవాణా వ్యవస్థకు కొత్తరూపురేఖలు ఏర్పడతాయి. అదేవిధంగా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్ మార్గం గంగినేనిపాలెం అటవీ ప్రాంతం గుండా వెళ్లనుంది. అక్కడి కొండ ప్రాంతం కారణంగా రెండు టన్నెల్స్ నిర్మించాలని నిర్ణయించారు.

# కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోంది

## రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐలు సహకరించాలి: మంత్రి నారా లోకేష్



**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని విద్యా,ఐటి శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తు న్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. చాలారాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్ కల్యాణ్ సహ కారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్ని రంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరం దిస్తాం. రాష్ట్రానికిమేలు చేసే ఎలాంటి అవకా శాన్ని కూడా వదిలిపెట్టవద్దు. ఆస్ట్రేలియా కం పెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసి డర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు క్రీడాస్ఫూర్తితో ముందుకె ళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంద్ది అని లోకేశ్ చెప్పారు.

**ఆ అజెండాలో ఏపీని చేర్చాలి :** అంతకుముందు ఆస్ట్రేలియాఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కేతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరిం చాలని కోరారు. ఆస్ట్రేలియాఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో ఏపీని చేర్చాలన్నారు. ఆస్ట్రేలియాఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావే శానికి మద్దతు ఇవ్వాలన్నారు. ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఏపీకి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలి. ప్రాధాన్యతా రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను అక్కడ ప్రదర్శిస్తాం అని తెలిపారు. లోకేశ్ నేటి నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాంలో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రే లియా ప్రభుత్వం తరపున ఆ దేశ హై కమిషనర్ ఆహ్వానం మేరకు ఆయన అక్కడ పర్యటిస్తు న్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాల్ని సందర్శించి అధునాతన బోధనా పద్ధతుల్ని అధ్యయనం చేస్తారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయ వంతం కోసం రోడ్ షోలలో పాల్గొననున్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసి డర్లుగా మారాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు నిచ్చారు. ఆస్ట్రే లియా పర్యాటనలో భాగంగా తెలుగు డయా స్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుం దామన్నారు. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన ప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టంచేశారు. కేంద్ర సహకారం వల్ల గూగుల్ రాష్ట్రానికి వచ్చిందన్నారు.

## తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర అసహనం

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** దారకానిపాడుకు చెందిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు హత్య కేసు ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై హోంమంత్రి అనితను నివేదిక ఇవ్వాలని చంద్రబాబు కోరారు. కూటమి నేతలతో దార కానిపాడు వెళ్లి ఘటనపై సమీక్షించాలని మంత్రులను సీఎం ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాలతో మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత దారకానిపాడుకు ఆదివారం వెళ్లారు. అక్టోబర్ 2, దసరా పండుగ నాడు తిరుమల శెట్టి లక్ష్మీనాయుడి ని కారుతో ఢీకొట్టి హరిశ్చంద్ర ప్రసాద్ అనే వ్యక్తి హత్య చేశాడు. ఈ హత్య కేసు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ తరలించారు. ఈ ఘటనపై రాజకీయ దుమారం లేవడంతో సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. కూటమికి చెందిన మూడు పార్టీల నేతలను బాధిత కుటుంబం దగ్గరకు వెళ్ళాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆయన ఆదేశాలతో మంత్రులు నారాయణ, అనిత నెల్లూరులో పర్యటిస్తు న్నారు. హత్యకు కారణాలు, పోలీస్ విచారణ, తీసుకున్న చర్యలు, బాధిత కుటుంబానికి సాయంపై సమగ్ర నివేదిక మంత్రులు, నేతలు సీఎం చంద్రబాబుకు ఇవ్వను న్నారు. అయితే నివేదికను తక్షణం అందజేసే దిశలో విచారణ జరగాలని సీఎం కోరారు.

# నకిలీ మద్యంలో మునిగిపోయిన చంద్రబాబు సర్కారు

## లైడిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం..ఎక్కడికి రమ్మన్నా వస్తా : మాజీ మంత్రి జోగి రమేష్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు. వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం.. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ప్రెస్మీట్లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బాబు చేసిన కల్తీని వైఎస్సార్సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్ఎస్ కాల్స్‌ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుందన్నారు. నకిలీ మద్యం



ఎక్కడ తయారయింది. ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వైరీ చేయడం లేదని ప్రశ్నించారు. డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుందని అద్దెపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వ మేనన్నారు. అద్దెపల్లి జనార్ధన్, టీడీపీ కుమ్మక్క య్యాయని ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నుంచి స్పందనలేదన్నారు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు, దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయం డని ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా వస్తా..అని సవాలు విసిరారు. ఏపీలో మంచినీటి కుళాయిల కన్నా బెల్ట్ షాపులే ఎక్కువగా ఉన్నాయని . నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారని మండిపడ్డారు.

# లక్ష్మీనాయుడు హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణం

**హోంమంత్రి వంగలపూడి అనిత**

**గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో హత్యగావించబడ్డ తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు అనిత, నారాయణ**

**ముఖ్యమంత్రి ఆదేశాలతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా**

**బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని ఆదుకునే విషయమై ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక అందజేస్తామని ప్రకటించిన మంత్రులు**



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత

**కందుకూరు (నెల్లూరు), అక్టోబరు 19, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్యోదంతం పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హోం శాఖా మాత్యులు వంగలపూడి అనిత తెలిపారు. అక్టో బర్ 2న హత్య జరిగిన జిల్లాలోని గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో భాదిత కుటుంబాన్ని ఆదివారం మంత్రులు అనిత, నారాయణ పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్య సుజాతను, అతని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటిం చడమే కాకుండా నేరుగా అక్కడి నుండే బాధితురాలితో ముఖ్యమంత్రి చంద్రబాబుం నాయుడు గారితో మాట్లాడించారు. ఈ సంద ర్భంగా హోంమంత్రి అనిత, మున్సిపల్ వ్యవహా రాల మంత్రి నారాయణతో కలసి మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్ట కర సంఘటనయని, ఆర్థిక లావాదేవీలే కారణ మని ప్రాథమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరేపించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిం దన్నారు. భాదితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుం దన్నారు. అయితే ఆడబిడ్డ ఆవేదన, అతని తవేదిక తయారుచేసి ముఖ్యమంత్రి కి అందిస్తామన్నారు.

**బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు:** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు తాను వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి 2,50,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించి తక్షణం ఆ నగదును మంత్రుల సమక్షంలో బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.

## 25నుండి తెలంగాణ జాగృతి 'జనంబాట'

**నాలుగునెలలు స్వామివారి ఆశీస్సులుండాలని వేడుకున్నా**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలం గాణలో బిఆర్ఎస్‌లో తలెత్తిన రాజకీయ పరిణామాలతో రానున్న నాలుగునెలలపాటు ప్రజలతో మమేకమయ్యేందుకు తెలంగాణ జాగృతి "జనంబాట"యాత్రచేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ యాత్రకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లు ఉండాలని వేడుకున్నానన్నారు. తాను చేపడుతున్న యాత్రని స్వామివారికి విన్నవించేందుకు తిరుమలకు వచ్చానన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, బాగుండాలని భగవం తుడ్ని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు చెప్పారు. హాతీరాంబావాజీ బార్సీ ఉత్సవాల్లో పాల్గొని దర్శనం చేసుకున్నానని ఆమె తెలిపారు. ఆదివారం ఉదయం కవిత దంపతులు తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోపల ధ్వజస్తంభానికి నమస్క రించారు. ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పార్టీ ద్రోహులను శిక్షించండి

**మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేసారు**

**మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్**

**చర్ల, అక్టోబరు 19,ప్రభాతవార్త:** మల్లోజుల, ఆశన్నలు విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకు లుగా, విప్లవ ప్రతిఘాత కులుగా మారి శత్రువుకు లొంగిపోయారని వారిని పార్టీ అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. మల్లోజుల ఆశన్న ముఠాను పార్టీ నుండి బహిష్కరి స్తున్నాం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీప (రనిత) 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాటు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని అభివర్ణించారు. 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం, దేశవ్యాప్త విప్లవోద్య మం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి మల్లోజులలో రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవ ఆచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికపుడు జరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పొలిట్ బ్యూరో (పీబీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సెంట్రల్ కమిటీ కృషి చేసింది అయినా 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (బ్యూరాక్రసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. ఆ తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్. జెడ్.సీ. సభ్యులు ఆయన్ను విమర్శించారు.

2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు (బసవరాజు) చనిపోయిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేసాయి. 2024 జనవరి నుండి మొదలయిన విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధంతో విప్లవకారులందరు, విప్లవ ప్రజలందరు ప్రతిరోజూ శత్రు దాడులను ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. సోనులో పెరుగుతూ వచ్చిన స్వార్థం ఆ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకొని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణభీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ సైనిక పంథా (వ్యూహం) ఫలితంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాద, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగుబాటు పత్రికా ప్రకటనను విడుదల చేసాడు.

వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబలాలను, ఉద్యమ బలాబలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. అందులో భాగంగా అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కేడర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబరు 15న విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన బూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. నిజంగా సోనుకు తను రాసిన వాటిపై విశ్వాసం ఉంటే పార్టీలో ఉంటూ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో చర్చించడానికి సిద్ధపడాలి. ప్రాణ త్యాగానికి సిద్ధపడి విప్లవానికి నాయకత్వం వహిస్తూ తన అభిప్రాయాలను వాదనలను పార్టీతో చర్చించి కృషిచేసి ఉంటే బాగుండేదని అలా కాకుండా లొంగిపోయాడని అన్నారు. అలా కాకుండా వివిధ స్థాయి కేడర్లకు తప్పుడు సంకేతాలు ఇస్తూ పార్టీ సభ్యులలో విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకున్నాడని లేఖలో తెలిపారు. ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నోసార్లు చవి చూసామని ఎంత అనిచి వేసిన ద్రోహం చేసినా పార్టీ మరింత పుంజుకుంటుందని అన్నారు. విప్లవోద్యమాన్ని పురోగ మనం కోసం మరింత ఆత్మవిశ్వాసంతో ధైర్య సహసాలతో ముందుకు సాగుతామని అంతిమ విజయం ప్రజలదేనని అభయ్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## స్వామివారి ఆశీస్సులందుకున్నాం



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమచక్రవర్తి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శిం చుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండి తులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి అధి కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అంద జేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోరెండు తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని పలువురు తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం తెలంగాణ ఎంపి ఈటల రాజేందర్, తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచందర్‌నాయక్, ఎంపి బలరాం నాయక్, మాజీ ఎంపి సీతారాంనాయక్ అనుచరులతో కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

**లాసెట్ పిజిఎల్‌సెట్-2025**

## సీటు కేటాయింపు ప్రక్రియ ప్రారంభం

**తిరుపతి,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లాసెట్,పిజిఎల్‌సెట్ 2025 సీటు కేటాయింపు ప్రక్రియ ప్రారంభమైందని అడ్మి షన్స్ కన్వీనర్ తెలిపారు. ప్రవేశాలకోసం రిజిస్ట్రే షన్ చేసుకుని వెబ్ ఆప్షన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు తెలిపిన తేదీల ప్రకారం ప్రక్రియను పూర్తిచేసి తరగతులకు హాజరు కావాలని ఏపి లాసెట్ కన్వీనర్ చెప్పారు. వెబ్ ఆప్షన్లు ఈనెల 21,22తేదీలు, మార్పుచేసుకునే వెసులుబాటు 23న, సీటు కేటాయింపు 25న ,కళాశాలలో ప్రవేశాలకు 27నుండి 29వతేదీ వరకు అవకాశం కల్పించారు. 27వతేదీ తరగతులు ప్రారంభమవు తాయన్నారు. పూర్తివివరాలకు అధికారిక వెబ్ సైట్ "హెచ్‌టిటిపిఎస్:సిఇటిఎస్. ఏపిఎస్‌చ్ఇ.ఏపి. జివొవి.ఇన్‌ను సందర్శించాలని కోరారు.



వర్షాలకు ఆదివారం జారిన బండరాళ్ళను తొలగిస్తున్న జెసిబి

# కురుస్తున్న వర్షాలకు తిరుమల రెండోఘాట్‌లో పడిన బండరాళ్లు ఊహించనిచోట ఉపద్రవం

**ఇనుప'కంచే'బిగుస్తున్నా వీడని బండరాళ్ళ భయం**

**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** గత నాలుగురోజులుగా వరుసగా అడపాదడపా కురుస్తున్న జోరువానలకు తిరుమల రెండో ఘాట్‌లో బండరాళ్ళు విరిగి జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఈ ఘాట్ ప్రమాదకరమని ఇప్పటికే ఐఐటి నిపుణులు హెచ్చరించారు. ఆదివారం వేకువజామున రెండోఘాట్‌లో 9వ కిలోమీటర్ వద్ద ఈ కొం డచరియలు విరిగిపడ్డాయి. బండరాళ్ళు పడ టంతో ఉదయం వేళ వాహనాలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొండచరి యలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు జేసీబిల సహాయంతో తొలగించారు. పెద్దపెద్ద బండరాళ్ళు రోడ్డుపై పడ్డాయి. చాలావరకు రెండోఘాట్‌లో బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ఐఐటి నిపుణులు ఆదేశాలతో టిటిడి ఇంజనీరింగ్ విభాగం కొండచరియలు జారకుండా ఘాట్‌రోడ్లో "రాక్ బోల్టింగ్,.రాక్ ఫెన్సింగ్" ఏర్పాటు చేశారు.

ఇంకా ఈ పనులు చాలావరకు జరుగుతున్నాయి. అయితే ఎవరూ ఊహించని ప్రాంతంలో వరుసగా కురుస్తున్న వానలకు ఆదివారం ఉదయం మళ్ళీ బండరాళ్ళు పడటంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎడతెరపి లేకుండా వరుసగా మూడునాలుగురోజులు వానొస్తే కొండల్లోంచి బండరాళ్ళు జారిపడతాయనే ఆందోళన అటు టిటిడి అధికారుల్లో ఇటు భక్తుల్లో నెలకొంది. కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో భారీ వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు పడటం వల్ల ఎవరికీ ప్రాణనష్టం గానీ, ప్రమాదం గానీ తలెత్తలేదు. వర్షాలొస్తే ఘాట్‌లో ప్రయాణం చేయాలంటే వాహనదా రులకు, భక్తుల్లో భయం వీడ లేదు. ఎప్పుడు... ఎక్కడ. ఎలా కొండలపైనుండి జారిప డుతాయనేది ఊహించలేకపోతున్నారు. పైగా ఇప్పుడు వర్షాకాలం ఆరంభమవడం బంగాళా ఖాతంలో అల్పపీడనం, ఈశాన్యరు తుపవనాలు రాకతో వరుసగా వానలు కురుస్తున్నాయి. గతంలోనూ వరుసగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండో ఘాట్‌లో భారీగా బండరాళ్ళు జారిపడిన విషయం విదితమే. ముందుగానే అప్రమత్తంగా వ్యవహరించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇంజనీరింగ్ అధికారులు. అటవీఅధికారులు ఎప్పటికప్పుడు జారిపడిన మట్టి, బండరాళ్ళను తొలగించారు. ఇలాంటి సందర్భాలు భారీగా నాలుగురోజులు వర్షాలు కురిస్తే ఎదుర్కోకతప్పడంలేదు. తిరుమలకు చేరుకునే రెండోఘాట్ ప్రమాదకం మని, ఈ మార్గంలో కొన్నిచోట్ల మట్టిజారిపడి బండరాళ్ళు పడేప్రమాదం లేకపోలేదని దశాబ్దకాలంక్రిందటే ఐఐటి నిపుణులు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారు.

రెండోఘాట్‌లో దాదాపు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అధికారులు గోడలను ఎత్తు పెంచడం, ఇనుప కంచెగ్రిల్స్, రాక్‌బోల్ట్ వేయడం చేశారు. అయినా కొండల్లో ఎక్కడ బండరాళ్ళు జారుతాయనేది నిర్ధిష్టంగా గుర్తించలేకపోతున్నారు. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి.

వరుసగా రెండు, మూడురోజులు జోరు వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటిఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు.

వార్త

మీకు వీలైనంతవరకూ ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారు చౌక అయిన ఔషధం.

న-బైరన్

# కొండెక్కుతున్న చమురు దీపాలు!


రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును ఆపేస్తోంది.ఇది అమెరికా కాలజ్ఞానులమదిలోని మాట. కొండొకచో మతిలేని మాట అని కూడా అనుకోవచ్చు.భారత ప్రధాని నరేంద్రమోడీ ఈ విషయాన్ని తమ చెవిలో చెప్పినట్లు వారు సకల లోకానికి ఢంకా భజాయించి చెబుతున్నారు. ఒకపక్క భారత్‌పై అనేక రకాల సుంకాలు విధిస్తూ ఎలాగైనా లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తున్న అమెరికా పాలకులు భారత్ ప్రమేయం లేకుండా ఇలాంటి ఫీలర్‌లు వదలడం దేనికోసమో అర్థం చేసుకోలేని విషయం కాదు. ఆదినుంచి రష్యాతో భారత్ చమురు వ్యాపారం చేయడం అమెరికన్ పాలకులకు సుతరామూ ఇష్టంలేదు. అలా చేయడంవల్లనే ఉక్రెయిన్‌పై రష్యా తెగబడుతోందని ఏవేవో అలనికాని మాటలు చెప్పడం అలవాటు చేసుకొంది. ఇదే రష్యా అమెరికాకు మరికొన్నియూరప్ దేశాలకు చమురు దిగుమతి చేస్తోంది. అయినా ఏ కారణం చెప్పినా ఎందుచేతనో అమెరికా భారత్‌ను మాత్రమే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా ఆపాలని శతవిధాల ప్రయత్నిస్తోంది. కానీ భారత్ అమెరికా ఆంక్షలకు లొంగేటట్లులేదు. పైగాభారత్ ఆర్థికాభివృద్ధికి ఇప్పటికే అన్నివిధాల సహాయసహకారాలను అందిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాది మర్ పుతిన్ భరోసా ఇచ్చారు. పైగా చైనాతో చెలిమి కూడా దక్కింది. తమకు రష్యాచమురు చౌకగా దిగుమతి అవుతున్నప్రస్తుత పరిస్థితుల్లో రష్యానుంచి చమురు కొనుగోలు ఆపేపరిస్థితి తలెత్తదు.రష్యాతో భారత్ వ్యాపార వాణిజ్య సంబంధాలు పెంచుకుంటే భారత్‌కు తన అవసరమేమీ ఉండదనే ధోరణిలో రష్యా, భారత్‌ల మధ్య సాన్నిహిత్యాన్ని తగ్గించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'మిత్ర భేదం' వ్యూహాన్ని పన్నారు. పైగా మోడీ తనతో ఎప్పుడు, ఎక్కడ, ఎలాంటి సంద ర్భంలో 'రష్యాతో చమురు కటీఫ్' అన్నారో చెప్పలేకపోతున్నారు. ఏదో అస్పష్టంగా కేవలం ఆయా దేశాల మధ్యవిభేదాలు కల్పించడానికే 'ఉత్తినే' అన్నమాటలుగా జనం కొట్టేస్తున్నారు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం కొన సాగడానికి భారత్ ఎలాంటి సహాయమూ అందించడం లేదు. పైగా ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాకనే కాగితం ఖరీదుపెరిగింది.దాని ప్రభావం భారత దేశం మీడియా మీద కూడా ఉంది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నారన్న కారణంతో భారత్‌పై అమెరికా 25 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ పెంచింది కూడా. అయినా భారత్ మౌనంగానేఉంది. నిజానికి రష్యా నుంచి తక్కువ ధరకే భారత్ చమురు దిగుమతి చేసుకుంటోంది. ఒపెక్ దేశాలు అమ్మే బ్రెంట్ క్రూడ్ కన్నా తక్కువ ధరలకేమనకు చమురు అందుతోంది. దాంతో ఈ చమురును భారతదేశ రిఫైనరీలు శుద్ధిచేసి మార్కెట్ రేట్లకు ఇతర దేశాలకు ఎగుమతి చేసి లబ్ది పొందుతోందన్న విషయం అందరికీ తెలిసిందే. రష్యా క్రూడ్ రాయితీల కారణంగా భారత్ సాలీనా రూ.22వేల కోట్లమేర రాయితీలు పొందుతోంది. ఒకానొక దశలో ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని ఆపడానికి భారత్,చైనాల 100శాతం సుంకాల ఆంక్షల ద్వారా రష్యాను బలహీనపరచాలని,ఆ దేశ ఆర్థిక సంపత్తిపై దెబ్బకొట్టాలని ప్రయత్నిస్తోన్నమాట అక్షరాలా నిజం.నాటో దేశాలు సైతం రష్యా నుంచి చమురు ఉత్పత్తులు, పలు రకాల ఇంధనాలను దిగుమతి చేసుకోవడం క్షమించరాని నేరమంటూ ట్రంప్ఏనాడో అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రంప్ వైఖరి,వాచాలతలను పూర్తిగా అధ్యయనం చేశాకనే అసలు విదేశీ పరాధీనతను తగ్గించుకోవాలని భారత ప్రధాని ఆ నినాదాన్ని చేపట్టారు. చమురు దిగుమతి, శుద్ధికేంద్రాల్లో శుద్ధి జరిగాక కొంతలాభంతో ఇతరులకు అమ్మ డం ద్వారా లబ్ది పొందుతున్న భారత్ రష్యా చమురు కొనుగోలు కోసం మరోదారి పద్తుందనేది కల్ల. ఈ సందర్భంలో ట్రంప్ మోడీ పేరిట చెబుతున్న ఏవిషయమైనా, ఎలాంటి వ్యాఖ్యానమైనా ఆయన నోటంట చెబితే ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మనక్కర్లేదు.అంతేగాక ఏ దేశంతో వ్యాపార సంబంధాలు పెట్టుకోవాలో ఎవరితో పెట్టుకోకూ డదో నిర్దేశించగల శక్తి ఏ ఇతర దేశానికీలేదు. అలాంటి సందర్భాలను విశ్లేషించుకోగలిగితే అంతర్జాతీయ స్థాయిలోవిధాన నిర్ణయం చేయగలస్థితి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికే ఉంటుంది. రష్యా నుంచి ప్రతిరోజు 17లక్షల బ్యారెళ్ల ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. ఆ మధ్య ఉక్రెయిన్ వార్‌లో చమురు శుద్ధికర్మాగారాలు దెబ్బతిన్నప్పుడు మాత్రమే చమురు సరఫరా తగ్గింది. భారత్ కూడా ప్రత్యామ్నాయాల కోసం ఎదురు చూసింది. అంతే తప్ప రష్యానుంచి చమురు దిగుమతి ఆపే ప్రసక్తేలేదని భారత్ ఏనాడో స్పష్టంచేసింది.అయినా ట్రంప్ భారత్, రష్యాల మధ్యవిభేదాలు సృష్టించేందుకే ఇలాంటి వ్యూహంతో సమస్యను తీవ్రతరం చేస్తున్నారు. కేవలం భారత్ ఇంధన అవసరాలకు మాత్రమే చమురు కొనుగోలు చేస్తున్నామని ఎన్నోసార్లు భారత్ చెప్పజూసినా అమెరికా వినే పరిస్థితి లేదు. ఇంతకుముందు చమురు దిగుమతులుతగ్గి సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు కూడా వెనిజులా, ఇరాన్‌ల నుంచి చమురు కొనుగోలు చేయాలని తలపెట్టినప్పుడు భారత్‌కు అమరికా ఎలాంటి చేయూతనంద్విలేదు. పైగా రష్యా నుంచి చమురు దిగుమతులు ఆపేయాలని ఒత్తిడిచేయడం అమెరికా అవివేకాన్ని తెలుపుతోంది.రష్యాతో మనది చిరకాల మైత్రి అని తెలిసినా అమెరికా భారత్‌పై ఒత్తిడి చేయడం పరోక్షంగా ఇతరదేశాల మధ్య భారత్ ప్రతిష్టను ప్రధాని మోడీ గౌరవాన్ని మసకబార్చేందుకు చేసేప్రయత్నంగాకనపడుతోంది. ఒకపక్క అమెరికా భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునే చర్చలు సాగుతుండగా మరోపక్క ట్రంప్ చౌకబారు ఎత్తుగడలు ఎవరికి లాభమో!

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



స్వామి వివేకానంద

మానవజాతిని మార్చాలని ప్రతివాడూ చూస్తాడు. కాని తనను తాను మార్చుకోవాలని మాత్రం ఎవరూ చూడరు.



లియో టాల్‌స్టాయ్

## ప్రజావాక్కు



### అన్నీ అబద్ధాలే

ఇది మూడు దశాబ్దాలుగా ఇంకా కొలిక్కి రాని అంతులేని కథ, వ్యధ. అన్ని పార్టీల ప్రభుత్వాలు ఈ పెన్షనర్లను సమాజంలోని వ్యక్తులుగాఏనాడుపరిగణించలేదు. 2014లో బి.జె.పి. పార్టీ కనీస పెన్షను మూడువేలు చేస్తామని వాగ్దానం చేసి పదవిలోకి వచ్చింది. గుప్పెడు కమిటీలు, డజన్ల పార్లమెంటు సభ్యులు, కనీస పెన్షన్ను పెంచమని అనేకసార్లు కేంద్రప్రభుత్వానికి విన్నపం చేస్తూనే ఉన్నారు.అక్టోబరు 13వ తేదీన ఢిల్లీలో జరిగిన సెంట్రల్ బోర్డు ట్రస్టు సమావేశంలో కచ్చితంగా కనీస పెన్షను నిర్ణయం జరుగుతుందని ఆశించడం జరిగింది. నేషనల్ ఏజిటేషన్ కమిటీ వారు కేంద్రకార్మికమంత్రి మన్సుఖ్ మాండవియాని ఎప్పుడుకలసి అడిగినా ఆయనదగ్గర ఒకే సమాధానం సిద్ధంగా ఉంటుంది. అదేమంటే మీ సమస్య మా దగ్గర యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉందని. అన్నీ అబద్ధాలే.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### యూరియా ఉత్పత్తి పునరుద్ధరణ

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌లో యూరియా ఉత్పత్తి తిరిగి ప్రారంభమవడం వ్యవసాయ, పారిశ్రామికరంగాలకు శుభవార్తగా చెప్పుకోవచ్చు. ఉత్పత్తి నిలిచినకాలంలో రైతులు, ఎరువుల పంపిణీదారులు తీవ్ర ఆందోళనకుగురయ్యారు.యూరియా సరఫరాలోపం కారణంగా పంటల సాగుపనులకు అంతరాయం కలిగే ప్రమాదంతలెత్తింది.ఇప్పుడుఉత్పత్తి పునరుద్ధరణతో యూరియా అందుబాటులోకి రావడం రైతులకు నిజమైన ఊరట కలిగించింది.పునరుద్ధరణ దేశీయఎరువులఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా ఒక ప్రధాన అడుగుగా నిలిచింది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### బదలీ అయినవారికి పోస్టింగ్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్‌స్కూల్స్‌లోపనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు,టీజీటీలబదలీలను నిర్వహించిన వారికి వెంటనే పోస్టింట్ ఇవ్వాలి.పోస్టింగ్ ఇవ్వకుండా ఎక్కడివారిన అక్కడే ఉంచినట్లయితే బదలీలు వృధా అవుతాయి. కొంత మందికి పోస్టింగ్ ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం బాధాకరం. మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి. ఇప్పటికైనా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. వెంటనే పోస్టింగ్ కల్పించాలి.

-టి. సురేష్, ఆంధ్రప్రదేశ్

### అనుమతి లేని ప్లాంట్లను సీజ్ చేయాలి

ప్రస్తుత కాలంలో స్వచ్ఛమైన తాగునీరు ఆరోగ్యానికి మౌలిక అవసరం.అయితే ఇటీవల రెండుతెలుగురాష్ట్రాల్లో అనుమతులు లేకుండా నడుస్తున్న నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్లు పెరిగిపోవడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారింది. కనీస పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకుండానే ఈ ప్లాంట్లు సాధారణ లేదా మురికినీటిని క్లోరిన్, రసాయనాలుకలిపి ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఈనీటిలో బ్యాక్టీరియా,వైరస్‌లు, భారీ లోహాలు ఉండే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో ప్రజలు టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు వంటివ్యాధులతోబాధపడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు అత్యంత ప్రభావితమవుతున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలనే దురాశ, ప్రభుత్వ తనిఖీలలో లోపాలు, ప్రజల్లో అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ వ్యాపారం వేగంగా విస్తరించింది. నకిలీ నీరు తక్కువ ధరకు లభించడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు దీనికి బలవుతున్నారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలుతీసుకోవాలి.అనుమతిలేని ప్లాంట్లనుతక్షణమే సీజ్ చేయడం, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దేశ సమైక్యత అవసరం

లద్దాక్ తన స్వయం నిర్ణయం తీసుకునే విధంగాఉండాలి. తన రాజకీయ నిర్ణయం తీసుకునే విధంగా ఉండాలి. తన అభివృద్ధి ప్రణాళికలు తానే రూపొందించుకోవాలి.అప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యం అవుతుంది. సమానత్వ అభివృద్ధి సాధ్యం అవుతుంది.వాళ్లుకూడా అదేకోరుకుంటున్నారు. కేంద్రీకృత ప్రణాళిక అమలు కాకూడదు, వికేంద్రీకృత ప్రణాళికలు వారు కోరుకుంటున్నారు. అయితే ఒకటి దేశ సమైక్యత సమగ్రతకు భంగం కలుగని రీతిలో వారు అభివృద్ధి కావాలె అప్పుడే శాంతియుత ప్రజాస్వామిక లద్దాక్ సాధ్యం అవుతుంది.

- భారత అవినాష్,జనగామ

### మద్యాన్ని నిషేధించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చే జనం ఆ మార్గం గుండా వస్తారు. మద్యం సేవకులుమోతాదుఎక్కువై ఇతరులతో ఘర్షణలకు దిగుతున్నారు.కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోయి అక్కడే పడుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా దుకాణదార్లు ఏమి చేయలేకపోతున్నారు.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విత్తన పరాధీనత నుంచి బయటపడలేమా?

**విత్తన ఒడంబడికలో ప్రతిపాదించిన సవరణ ప్రతిపాదనలు రైతుల హక్కులను, ఆయా దేశాల విత్తన సార్వభౌమత్వాన్నిహరించి, విత్తనాలపై పూర్తిగా బహుళ జాతి సంస్థల ఆధిపత్యం ఏర్పడేందుకేనని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. దేశాల సాంప్రదాయ విత్తనాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. బహుళజాతి సంస్థల విత్త నాలనే అధిక ధరలకు ప్రతి సంవత్సరం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. భారతదేశంలో పత్తి విత్తనాలను మోన్శాంటో అధిక ధరలకు అమ్ముతున్న అనుభవం ఉంది. విత్తన ఒడంబడికలో చేయనున్న సవరణ ప్రతిపాదనలు ఆమోదం పొందితే, వేలాది సంవత్సరాలుగా విత్తనాలపై సార్వభౌమాధికారం కలిగిన దేశాలు, రైతులు ఆ విత్తనాలపై హక్కును కోల్పోతారు. విత్తన పరాధీనత ఏర్పడుతుంది. రైతుల విత్తన హక్కులను హరించే అంతర్జాతీయ విత్తన ఒడంబడికను, దానికి తలపెట్టిన సవరణలను ఉపసంహరించాలని అన్ని దేశాల రైతాంగం తక్షణ కర్తవ్యం ఉద్యమించటమే.**

బొల్లిముంతసాంబశివరావు

అంతర్జాతీయ విత్తన ఒడంబడికకు 2025 నవంబర్ 24 నుంచి 29 వరకు పెరూ దేశంలోని లిమాలో జరగనున్న 11వ పాలకమండలి సమావేశంలో వర్కింగ్ గ్రూపు ప్రతిపాదించే సవరణ ముసాయిదాపై చర్చ జరగనుంది. ఈ సవరణలను ప్రపంచ రైతుకూటమి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒక దేశం వ్యవసాయ వారసత్వాన్ని లేదా జన్యుపరమైన వనరులను ఇతరదేశాలకు ఇచ్చిపుచ్చుకోవటానికి ఎటువంటి నియమనిబంధనలు పాటించాలో నిర్ణయించేందుకు ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ )అంతర్జాతీయ ఒడంబడికను 2002లో కుదిర్చింది. దాని పేరే యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ట్రీటీ ఆన్ ప్లాంట్ జనటిక్ రిసోర్సెస్ ఫర్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్. ఈ ఒడంబడికపై భారత్ సహా 154 దేశాలు సంతకాలు చేశాయి. 2004 నుంచి ఈ ఒడంబడిక అమల్లోకి వచ్చింది. దీన్ని సభ్యదేశాలన్నీ విధిగా పాటించాలి. దీని ప్రభావం వారసత్వ మేధా హక్కులపై గణనీయంగా ఉంటుంది. 64 రకాల విత్తనాలు, మొక్కలు, వంగడాలు దీని పరిధిలోకి వస్తాయి. ప్రపంచంలో ఈపంటలకు సంబంధించిన 70లక్షలకు పైగా విత్తనాల నమూనాలు అంతర్జాతీయ స్థాయిలో విత్తన నిధుల్లో అందుబాటులోకి వచ్చాయి. ఈ విత్తనాలను ఉపయోగించుకుని సరికొత్త వంగడాల తయారీపై 28 వేలకు పైగా విత్తన సంస్థలు పరిశోధనలు చేస్తున్నాయి. వీటిల్లో బేయర్, కోర్టెవా, సిజెంటా, బిఏఎస్ఎఫ్ఎమ్ కంపెనీలు విత్తన రంగంపై ఆధిపత్యం చలాయిస్తున్నాయి. విత్తనం ప్రకృతి మనుగడకు, ఆహార భద్రతకు, వ్యవసాయానికి, విత్తనంపై రైతుల సాంప్రదాయ పారంపర్య హక్కులకు మూలాధారం. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో ప్రత్యేక విత్తనాలు, వంగడాలు ఉన్నాయి. స్వతంత్రమైన దేశంలో అనాధిగా ఉన్న విత్తనాలు, మొక్కలు, వంగడాలు వాటి జన్యువనరులు ఆ దేశం సొత్తు. వేలాది సంవత్సరాలుగా వీటిని సాగు చేస్తూ, తమ పొలాల్లో సేద్యానికి, ఇతర రైతులతో పంచుకుంటూ జీవనం సాగిస్తున్న రైతాంగం సొత్తు విత్తనం. ఐక్యరాజ్యసమితిలో పెట్టుబడిదారీ దేశాల ఆధిపత్యమే కొనసాగుతున్నది. అమెరికా, యూరోపియన్ దేశాలు ఐక్యరాజ్యసమితిని శాసిస్తున్నాయి. ఫలితంగా అది తీసుకునే నిర్ణయాలు పెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటున్నాయి. దాని నేతృత్వంలో కుదిరిన విత్తన ఒడంబడిక కూడా అందుకు మినహాయింపు కాదు.




ఈ ఒప్పందం పెట్టుబడిదారీ దేశాల బహుళజాతి విత్తన సంస్థల ఆధిపత్యాన్ని నెలకొల్పే విధంగా ఉంది. వెనకబడిన దేశాల విత్తన జన్యువులను సేకరించి తమవద్ద ఉన్న టెక్నాలజీతో అభివృద్ధి చేసిన విత్తనంపై బహుళజాతి సంస్థలుపేటెంట్ హక్కులు పొంది, వాటి అనుమతి లేకుండా ఏ దేశ రైతులు ఉపయోగించినా నేరంగా పేర్కొన్నాయి. తమ విత్తన జన్యువుల ద్వారా తయారు చేసిన విత్తనాలను వెనుకబడిన దేశాలు ఉపయోగించుకునే హక్కును బహుళజాతి సంస్థల పేటెంట్ హక్కు హరిస్తుంది. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు ముందుకు తెచ్చిన ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాలు, విత్తనాలపై మేధోసంపత్తి అనే దాన్ని రక్షించడానికి అనేక నిబంధనలను కలిగి ఉన్నాయి. అటువంటి పెట్టుబడులను స్వాధీనం చేసుకుంటే లేదా జాతీయం చేస్తే లేదా వాటి నుండి ఆశించిన లాభాలు ప్రమాదంలో పడితే అప్పుడు ఆదేశాలకు చెందిన విత్తన సంస్థలు పెట్టుబడి ఉన్న దేశాలపై కోర్టులో దావా వేయవచ్చు. దీన్ని గమనిస్తే అంతర్జాతీయ విత్తన ఒడంబడిక బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసమే అన్న వాస్తవం వెల్లడి అయ్యింది. ఇంత ప్రమాదకరమైన బహుళజాతి సంస్థల విత్తన వ్యాపారాలకు భారత దేశ పాలకులతో పాటు అనేక దేశాల పాలకులు అనుమతించడం వారి రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం. ఒడంబడిక జరిగి 20 సంవత్సరాలు గడిచిన తర్వాత ఇప్పుడు సవరణల ప్రతిపాదనలు జరుగుతున్నాయి. ఈ సవరణ ప్రతిపాదనలు రైతాంగ హక్కులకు భంగం కలిగించేవిగా ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా రైతు సంఘాలు, రైతాంగం వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న 64 విత్తనాలతో పాటు ఇతర మొక్కల జన్యువులను కూడా చేర్చాలన్న ప్రతిపాదన సవరణల ముసాయిదాలో ఉందని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. విత్తన ఒడంబడికలో ప్రతిపాదించిన సవరణ ప్రతిపాదనలు రైతుల హక్కులను, ఆయా దేశాల విత్తన సార్వభౌమత్వాన్నిహరించి, విత్తనాలపై పూర్తిగా బహుళ జాతి సంస్థల ఆధిపత్యం ఏర్పడేందుకేనని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. దేశాల సాంప్రదాయ విత్తనాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది.బహుళజాతి సంస్థల విత్తనాలనే అధిక ధరలకు ప్రతి సంవత్సరం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. భారతదేశంలో పత్తి విత్తనాలను మోన్శాంటో అధిక ధరలకు అమ్ముతున్న అనుభవం ఉంది. విత్తన ఒడంబడికలో చేయనున్న సవరణ ప్రతిపాదనలు ఆమోదం పొందితే, వేలాది సంవత్సరాలుగా విత్తనాలపై సార్వభౌమాధికారం కలిగిన దేశాలు, రైతులు ఆ విత్తనాలపై హక్కును కోల్పోతారు.విత్తన పరాధీనత ఏర్పడుతుంది. రైతుల విత్తన హక్కులను హరించే అంతర్జాతీయ విత్తన ఒడంబడికను, దానికి తలపెట్టిన సవరణలను ఉపసంహరించాలని అన్ని దేశాల రైతాంగం తక్షణ కర్తవ్యం ఉద్యమించటమే. •

# పేద విద్యార్థులకు వరంగా 'విద్యాశక్తి'

వి.వి. రమణ

భారత సమాజంలో అన్ని వర్గాల వారికి ఏ విధమైన తారతమ్యాలు లేకుండా విద్యావకాశాలను అందించాలన్నారు మన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి అయినాఅబుల్ కలాం ఆజాద్. ఆ విధంగానే అందరికి సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అభ్యసించేందుకు 'విద్యా శక్తి' అనే రూపంలో మార్గాన్ని వేసింది మన రాష్ట్ర విద్యాశాఖ. విద్యాశాఖ చేపడుతున్న మార్పులలో భాగంగా రెండు ముఖ్య విషయాలను గమనించవచ్చు. అందులో ఒకటి 'విద్యా శక్తి' రూపంలో సమాన విద్య. ఇక్కడ గమనించగల సమాన విద్య అనగా పట్టణాలకు దగ్గర ఉన్నవారు లేదా ధనం ఉన్నవారు నీట్,జేఈఈ, ఎంసెట్ లాంటి కోచింగ్స్‌కు వెళ్లి తమ జీవిత లక్ష్యమైన ఉన్నత విద్యకు మార్గాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. మరి అలాంటి వారితో పాటు పేద విద్యార్థులు, గ్రామీణ ప్రాంత విద్యార్థులను వారితో సమానం చేయు ఉద్దేశంతో అలానే వారి ఉన్నత విద్యకు మార్గం అందించేందుకు అవే నీట్, జేఈఈ, ఎంసెట్ లాంటి కోచింగ్స్‌ను ప్రభుత్వ పాఠశాల కళాశాలలు అయినా ఏపీమోడల్ స్కూల్స్,ప్లస్ టు స్కూల్స్ లాంటి వాటిలో చదువుతున్న విద్యార్థులకు విద్యాశక్తి రూపంలో ఉన్నత విద్యను చేరువ చేయడం చేస్తుంది విద్యాశాఖ. రెండవ విషయాన్ని పరిశీలిస్తే ఇదే విద్యాశక్తిని ఆసరా చేసుకుని ఉన్నత విద్యను అందుకోవడం తద్వారా పేద విద్యార్థులు నవీన తరగతులైన టెక్నికల్ ఎడ్యుకేషన్ అందిపుచ్చుకొని వారి కలలను సాకారం చేసుకొనుటకు అవకాశం ఉన్నదనిపిస్తుంది ఇది చూసేవారికి. అయితే ఇలా విద్యాశక్తి ద్వారా ఉన్నత విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో నీట్, జేఈఈ, ఎంసెట్‌లకు కోచింగ్ తరగతులు ప్రారంభించినట్లు పబ్లిసిటీ లేకపోవుట వలన కొంతమంది విద్యార్థులకు ఇది మంచి అవకాశం అనే అవగాహన లేకపోవడం లాంటి పరిస్థితులు ఉండకుండా జాగ్రత్త పడాలని విద్యావేత్తలు అభిప్రాయాలు వ్యక్తపరచవలసిన పరిస్థితి ఎదురవుతున్నాయి. గత సంవత్సరంలో విద్యాశక్తి ద్వారా సుమారుగా 1800 మంది విద్యార్థులకు మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ల ద్వారా ఆన్లైన్ కోచింగ్ అందించగా అది ఆశాజనకమైన ఫలితాలను అందించటం జరిగింది. దీనిని అనుసరించి ఈ విద్యా సంవత్సరం మొదటి నుండే ఏపీ మోడల్ స్కూల్స్ప్లస్ టు స్కూల్స్ లాంటి వాటిలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఎంసెట్, నీట్,జెఇఇలాంటి కోచింగ్స్‌ను అందించేందుకు ఇంటర్ మొదటి సంవత్సరం నుండే కోచింగ్ క్లాస్‌లను ఆన్లైన్,ఆఫ్లైన్ ద్వారా ప్రారంభించడం అనే నిర్ణయం విద్యాశాఖ తెచ్చిన సంస్కరణలో ఇదొక గొప్ప మైలురాయి అనే విషయాన్ని ఘంటాపథంగా చెప్పవచ్చునే అభిప్రాయం కలుగుతుంది నేటి సమాజానికి. మన భవిష్యత్తు తరాలైన నేటి విద్యార్థులు దీనిని ఉపయోగించుకునేందుకు, ఈపరిస్థితులు అనుకూలంగా ఉండేందుకు వీటిపై పర్యవేక్షణను సైతం విద్యాశాఖ వారు టాప్ ప్రయారిటీ ఇవ్వడం చూస్తే ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉండవచ్చునే అభిప్రాయం కలగక మానదు ఇది చూసేవారికి.



విద్యా సౌకర్యాల కల్పనలో ప్రాంతీయ అసమానతలను సవరించాలి.గ్రామీణ, ఇతర వెనుకబడిన ప్రాంతాలలోమంచి విద్యా అవకాశాలు కల్పించాలని జాతీయ విద్యా విధానం నొక్కి చెప్పింది. తదణుగుణంగా విద్యాశక్తి ద్వారా పట్టణ ప్రాంత విద్యార్థులకు ఏ విధంగా అయితే ఉన్నత విద్యా అవకాశాలకు కోచింగ్ అందుబాటులో ఉన్నదో అదే మాదిరిగా గ్రామీణ విద్యార్థులకు నీట్,జెఇఇ, ఎంసెట్ లాంటి కోచింగ్స్ అందుబాటులోకి తెచ్చింది మన రాష్ట్ర విద్యా కార్యక్రమమైన విద్యాశక్తి. అందుకనే ఇది జాతీయ విద్యా విధానం ఆశయాన్ని సైతం నెరవేరుస్తున్నట్లుగా ఉన్నదని అభిప్రాయం కలుగుతుంది నేటి సామాజికవేత్తలకు.మానసిక వికాసం, స్వేచ్ఛాయుత ఆలోచనలను పెంపొందించేందుకు యువకులను ఉన్నత విద్యను అభ్యసించవలసినదిగా 'మహా నాయకుడైన బిఆర్ అంబేద్కర్' నొక్కి ఒక్కాణించారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ పేదవిద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన విద్యాశక్తి ద్వారా వివిధ రకాల కొచ్చింగ్స్‌ను అందించడం ద్వారా అది ఉన్నత విద్య చదివేందుకు యువతకు బాటలు వేసినట్లుగా ఉన్నదని భావించడానికి అవకాశం ఉన్నదని చెప్పేందుకు ఎటువంటి అతిశయోక్తి లేదనే అభిప్రాయం కలుగుతుంది. మరో కోణంలో కూడా మనం విద్యాశక్తిని పరిశీలించినట్లయితే ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే స్లో లర్నర్స్ ఉంటున్నారో వారి కోసం ప్రత్యేక దృష్టి సారించేందుకు విద్యాశాఖ తగు ప్రణాళికలను రచించింది. దీనిని అనుసరించి కొంత సమయం ఉపాధ్యాయులు స్లో లెర్నర్స్‌పై స్పెషల్ ఫోకస్ చేయవలసి ఉంటుంది. అలాంటి విద్యార్థులలో ఉన్న ఆత్మన్యూనతా భావనను ఉపాధ్యాయులు తగ్గించి వారిని తగువిధంగా ప్రోత్సహించేందుకు సమాయత్తం అవుతున్నారు. దీనిద్వారా వెనకబాటులో ఉన్న విద్యార్థులు సైతం రాబోవు రోజులలో ముందు వరుసలలో ఉండేందుకు అవకాశం కలదని విశ్వసించవచ్చు. పేద విద్యార్థులకు వరంగా భావిస్తున్న ఈ విద్యాశక్తి కార్యక్రమాలను విద్యాశాఖ సూక్ష్మంగా గమనించేందుకు తగు ప్రణాళికలను సైతం సిద్ధం చేసిందనే భావించాలి. సమాజానికి ఉపయోగపడే ఎన్ని కార్యక్రమాలైనా పర్యవేక్షణలేకపోతే దాని స్థితిగతులు అర్థం కాని విధంగా ఉంటుంది.నేడు మన విద్యావ్యవస్థలో వచ్చిన కొన్నిమార్పుల దృష్ట్యా అవి ఎంత వరకు ఆశించిన ఫలితాలను అందుకుంటున్నాయో అనే విషయాన్ని గమనించుకునే ఉద్దేశంతో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయిలలో అకడమిక్ ఫార్మ్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఫారమ్స్ క్రిందిస్థాయి పాఠశాలల వరకు వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను సావధానంగా పరిష్కరిస్తూ తగినవిధంగా ఫలితాలను రాబట్టేందుకు తగిన సూచనలను చేయటానికి పూనుకుంటుంది. అంతేకాకుండా మారిన విద్యా విధానాలు, అమలు తీరుతెన్నులను పరిశీలించి వాటి బలోపేతానికి కృషి చేసేందుకు గ్రేడింగ్ విధానాలు పెంచేందుకు తగు ప్రణాళికలతో ముందుకువెళ్లేందుకు ఈఅకాడమిక్‌ఫార్మ్స్ సంసిద్ధంగా ఉన్నాయనే అభిప్రాయం కలుగుతుంది. •

# టపాసుల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం.లోనే వెదురు (బాంబూ)టపాకాయలు వాడినట్లు ఆధారాలున్నాయి. దాన్ని చైనా భాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కనిపెట్టేంత వరకు వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్‌పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్‌ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464 డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి. మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించి వుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70శాతం శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవుతున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16సం.లోపు వారు 30మంది వున్నారు. అందులో 90శాతం మంది ఆడపిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్నివున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేకపోతున్నారు. 1991లో శివకాశిలో ఓ ఫ్యాక్టరీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయపడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగివుంటాయి. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసీబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాటకూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాటకూడదు.కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడుతున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో



చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్లుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చకూడదు.ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్‌లను వాడి టపాకాయలను వెలిగించకూడదు. శానిటైజర్‌లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్‌లను వాడక పోవడం మంచిది. టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండుగడ్డి, పూరిగుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చకూడదు.టపాకాయలను కాల్చివాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకరపువ్వులను, టపాకాయలను వేయడం మంచిది. బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గర ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్లు పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరుపోయరాదు. తర్వాత ధారగా పోయాలి. లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. ఇది చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించడానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టుకట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శుభ్రం చేయాలి. టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావరణానికి ప్రమాద కారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు.వెలుగులు నింపే దీపాలతో దీపావళి చేసుకుందాం.పర్యావరణ పరిరక్షణ దీపావళినిజరుపుకుందాం. •

# 25 మందితో ఎంఐఎం జాబితా



### ఇద్దరు హిందువులకు అవకాశం

### సివాన్ నుంచి క్రికెటర్ కైఫ్ పోటీ



**బీహార్‌లో ఇంకా 'సర్దుబాట్ల' లోనే కూటములు**


**పాట్నా, అక్టోబరు 19:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 100 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి ఆదివారంనాడు 25మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో ముస్లిమేతరులు ఉన్నారు. టీమిండియా మాజీ క్రికెటర్‌కు మజ్లిస్ టికెటిచ్చింది. ఎంఐఎంకు ఉన్న ఏకైక ఎమ్మెల్యే అఖ్తరుల్ ఇమాన్ పేరు కూడా జాబితాలో ఉంది. ఏఐఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ కథనం ప్రకారం, ముస్లిం జనాభా అధికంగా ఉన్న సీమాంచల్ రీజియన్‌పై ప్రధానంగా ఫోకస్ పెట్టింది. భారత మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ 'సివాన్' నుంచి పోటీ చేస్తున్నారు. గయ దక్షిణ-మధ్య జిల్లాలోని రిజర్వ్ సీటు సికంద్రా నుండి మనోజ్‌కుమార్ దాస్‌ను ఎంఐఎం నిలబెట్టింది. ఇక్కడ ఎన్‌డిఏ తరఫున, సిట్టింగ్ ఎమ్మెల్యే హెచ్‌ఎఎం అధినేత జితిన్ రామ్ మాంఝీ తనయుడు ప్రఫుల్ కుమార్ మాంఝీ బరిలో ఉన్నాడు. నేపాల్ సరిహద్దులోని తూర్పు చంపారన్ నియోజకవర్గం నుంచి రాణా రంజీత్‌సింగ్‌కు ఎంఐఎం బరిలోకి దించింది. మాజీ మంత్రి, మధుబన్ సిట్టింగ్ ఎమ్మెల్యే బిజెపినేత రానా రణ్‌ధీర్‌సింగ్ సోదరుడు కావడం విశేషం. గత ఎన్నికల్లో 19 స్థానాల్లో పోటీచేసి 5 సీట్లు గెలిచింది. అయితే, తదనంతర రాజకీయపరిణామాలతో నలుగురు ఎమ్మె ల్యేలు ఆర్‌జెడిలో చేరిపోయిన విషయం తెలిసిందే.

**జెఎంఎం ఒంటరిగానే బరిలోకి**

మహాఘట్ బంధన్‌లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కిరాలేదు. కూటమిలోని భాగస్వామ్య పార్టీ జెఎంఎం ఈసారి ఒంటరిగానే బరిలోకి దిగుతున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య తెలిపారు. ఆరు స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. జార్ఖండ్ సరిహద్దులోని ప్రాంతాలపైనే జెఎంఎం ప్రధానంగా దృష్టి సారించింది. చకాయ్, ధామ్దహ, కటోరియా(ఎస్‌టి), పిర్‌పెయింటి, మణిహారి(ఎస్‌టి), జముయి స్థానాల్లో జెఎంఎం పోటీ చేయాలని నిర్ణయించినట్లు సుప్రియో భట్టాచార్య వివరించారు.

**24 నుంచి ప్రధాని మోడీ ప్రచారం**

బీహార్ ఎన్నికల్లో ఎన్‌డియే అభ్యర్థుల తరపున ఈ నెల 24 నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రచారంచేయనున్నారు. సమస్తిపూర్ నుంచి మోడీ ఎన్నికల ప్రచారం శ్రీకారం చుట్టనున్నారని బిజెపి బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్ తెలిపారు. ఆతర్వాత బెగుసరాయ్‌లో మరో ఎన్నికల ర్యాలీలో మోడీ పాల్గొంటారని, ఈ నెలాఖరులోపు నాలుగు కంటే ఎక్కువ ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి పాల్గొంటారని దిలీప్ జైశ్వాల్ వివరించారు. దాదాపు 25 ప్రచార సభల్లో మోడీ పాల్గొనేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. నితీశ్‌కుమారే ఎన్‌డియేముఖ్యమంత్రిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నామని కేంద్రమంత్రిగిరిరాజ్‌సింగ్ తెలిపారు.



### రష్యా కీలక గ్యాస్ ప్లాంట్‌పై

# ఉక్రెయిన్ దాడి!

**మాస్కో, అక్టోబరు 19:** రష్యాలోని ఓరెన్‌బర్గ్ ప్రాంతంలోని అతిపెద్ద గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. కీవ్‌కు తూర్పువైపు 1,700 కిలోమీటర్ల దూరం చొచ్చుకొచ్చి మరీ ఈ దాడి చేయడం గమనార్హం. ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి దాడుల శక్తిని గణనీయంగా పెంచుకొందనడానికి ఈ దాడి ఉదాహరణగా నిలిచింది. ఈ దాడి కారణంగా ప్లాంట్లలోని ఓ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత వీటిని అదుపులోకి తెచ్చినట్లు ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని వెల్లడించారు. దాడి చోటుచేసుకున్న ప్రదేశం జనావాసాలకు అతి దగ్గరగా ఉందని చెప్పారు. రష్యాలోని సుదూర ప్రాంతాల్లో కూడా ఉక్రెయిన్ దళాలు డ్రోన్ల దాడులు చేస్తున్నాయి. గత నెల దాదాపు 2,000కిలోమీటర్ల మేరకు లోపలకు చొచ్చుకొచ్చి దాడికి తెగబడ్డ ఘటనలున్నాయి. రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు ఇది సవాలుగా మారింది. సైబీరియా, ఊరల్ పర్వతాల్లో చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొంటున్నాయి. తాజా సమర రీజియన్‌లో కూడా డ్రోన్‌దాడి జరిగినట్లు తెలుస్తోంది. అయితే స్థానికులు మాత్రం ఇది చమురు రిఫైనరీని లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతున్నారు. కానీ, ఈ దాడిపై గవర్నర్ మాత్రం ఎటువంటి సమాచారం వెల్లడించలేదు.



## సిఎం రేఖాగుప్తాపై దాడికేసులో 400 పేజీల ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఢిల్లీముఖ్యమంత్రి రేఖాగుప్తాపై దాడికి పాల్పడిన సంఘటనలో ఢిల్లీపోలీసులు సకారియా రాజేష్‌భాయ్ ఖిమీజ్జ భాయ్ అనే నిందితుడిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేసారు. సుమారు 400 పేజీలకుపైగా ఈ ఛార్జిషీటు దాఖలయింది. రాజేష్‌తోపాటు ఆతడి మిత్రుడు సయ్యద్ తహ్సీన్‌అజాపైనా వివిధ అభియోగాలకింద ఈ ఛార్జిషీటు దాఖలు చేసారు. వీధికుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను సమర్థించారన్న కారణంతో ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై నిందితుడు ఆగ్రహంతో ఉన్నాడని ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. 40మందికిపైగాసాక్షుల వాంగ్మూలాలను అందులో పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఈ ఛార్జిషీటును పరిగణనలోనికి తీసుకున్న కోర్టువిచారణను ఈనెల30కి వాయిదా వేసింది.

## కాల్పుల విరమణకు పాక్, అఫ్ఘాన్ అంగీకారం

### ఫలించిన దోహా శాంతి చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** అఫ్ఘానిస్థాన్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు తెరపడింది. ఇరు మధ్య జరిగిన శాంతి చర్చలు ఫలించాయి. ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో దోహా వేదికగా జరగిన చర్చల్లో తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈమేరకు ఖతార్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన విడుదల చేసింది. రెండు దఫాలుగా జరిగిన ఈ చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని పేర్కొంది. ఈ చర్చల్లో ఇరుదేశాలకు చెందిన రక్షణ మంత్రులు పాల్గొన్నారు. కాగా, ఇరు దేశాల మధ్య కుదిరిన 48 గంటల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ అఫ్ఘనిస్థాన్‌పై పాక్ శుక్రవారం అర్ధరాత్రి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు స్థానిక క్రికెటర్లు సహా 10 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని పాక్ భద్రతాధికారులు కూడా ధ్రువీకరించారు. అయితే, తాము చేసిన ఈ దాడుల్లో డజన్ల మంది సాయుధ దళాల సిబ్బంది మరణించారని, పౌరులెవరూ ప్రాణాలు కోల్పోలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు త్వరలో పాకిస్థాన్, శ్రీలంకతో జరగనున్న ముక్కోణపు సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని పక్తికా ప్రావిన్సులోని జిల్లాలపై పాక్ వైమానిక దాడులకు దిగినట్టు అధికారులు తెలిపారు. పాక్ దాడుల్లో మరణించిన ముగ్గురు క్రికెటర్లను కబీర్, సిబ్‌ఘతుల్లా, హరూన్‌గా గుర్తించారు. వీరు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కోసం ప్రొవిన్షియల్ రాజధాని అయిన షరానాకు వెళ్లి తిరిగి ఉర్గున్ జిల్లాలోని తమ ఇంటికి చేరుకోగా పాక్ దాడుల్లో మరణించారు. ఈ దాడుల్లో మరో ఐదుగురు మరణించారని, ఏడుగురు గాయపడ్డారని అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. తాజా ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖుబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.



## కోట్లాది రూపాయలు చెల్లించి యువతిని పెళ్లాడిన తాత!

**జకార్తా, అక్టోబరు 19:** సాధారణంగా పెళ్లికి వయసులో సంబంధం లేదంటుంటారు. అలాంటి వివాహాలను కూడా మనం చాలా చూశాం. ఇదే క్రమంలో టార్మాన్ అనే 74 యేళ్ల వ్యక్తి తన కంటే 50 యేళ్లు చిన్నదైన యువతిని పెళ్లాడాడు. అయితే, ఈ పెళ్లి కోసం ఆ యువతికి ఆ వ్యక్తి ఏకంగా రూ.2కోట్ల కన్యా శుల్కం (ఎదురు కట్నం) చెల్లించాడు. ఇండొనేసియాలో జరిగిన ఈ వివాహం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అసలేం జరిగిదంటే.. టార్మాన్ (74), అరికా (24)ల వివాహం తూర్పు జావా ప్రావిన్స్‌లోని పాసిటన్ రీజెన్సీలో ఈ నెల 1న జరిగింది. ఈ వివాహం చేసుకునేందుకు గాను టార్మాన్ ఆ యువతికి దాదాపు రూ. 2 కోట్లు చెల్లించాడు. అయితే ఫొటోగ్రాఫర్లకు మాత్రం డబ్బులు ఇవ్వకుండా తప్పించుకున్నారట. పెళ్లి అయిన తర్వాత తమకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకుండా నవదంపతులు అదృశ్యమయ్యారని ఆ సంస్థ ఆరోపించింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. ఆ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. వధువుకు తొలుత రూ.60 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ, వివాహ వేడుక సమయంలో ఏకంగా రూ. 1.8 కోట్లు చెల్లించారట. ఇక పెళ్లికి వచ్చిన అతిథులకు కూడా కొంత డబ్బును రిటర్న్ గిఫ్ట్‌లుగా ఇచ్చారు. ఈ వేడుకలు ముగిసిన కొద్దిసేపటికే నవ దంపతులు అదృశ్యమ య్యారు. వారిని కాంటాక్ట్ అయ్యేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించగా టార్మాన్ వివాహం చర్చనీయాంశమైంది. ఇక, ఈ వివాహం వద్దంటూ ఆ యువతిని తాము ముందే హెచ్చరించామని వధువు తరఫు బంధువులు ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. అయిన ప్పటికీ ఆమె తమ మాటలను పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో తమ వివాహంపై వస్తున్న కథనాలపై టార్మాన్ స్పందించారు. వధువుకు డబ్బు చెల్లించిన విషయం నిజమే నని ధ్రువీకరించారు. అయితే, విడిపోయారంటూ వచ్చిన వార్తలను ఖండించారు. మేము కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. ఇదే క్రమం లో వారు హనీమూన్‌కు వెళ్లారంటూ వధువు తరఫు కుటుంబం వెల్లడించింది. ఇక, ఆ సంస్థ చేసిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## తండ్రికి కొవిడ్19 సోకితే పుట్టబోయే పిల్లల మెదడు ఎదుగుదలలో లోపాలు

**మెల్‌బోర్న్, అక్టోబరు 19:** కరోనా మహమ్మారి మానవాళిపై చూపిన ప్రభావం అంతా ఇంతా కాదు. అయితే, ఈ వైరస్ ప్రభావం కేవలం సోకిన వ్యక్తికే పరిమితం కాదని, వారి తర్వాతి తరంపైనా పడొచ్చన్న ఒక కొత్త అధ్యయనం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గర్భధారణకు ముందు తండ్రికి కొవిడ్19 సోకితే, పుట్టబోయే పిల్లల మెదడు ఎదుగుదల, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఈ పరిశోధనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ అధ్యయన వివరాలను ప్రఖ్యాత సైన్స్ జర్నల్ నేచర్ కమ్యూనికేషన్స్ ప్రచురించింది. ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీకి చెందిన ఫ్లోరే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోసైన్స్ పరిశోధకులు ఈ సంచలన అధ్యయనాన్ని నిర్వహించారు. వారి పరిశోధన ప్రకారం, కోవిడ్19కు కారణమయ్యే సార్స్‌కోవ్2 వైరస్, తండ్రి శుక్రకణాల్లో అణుస్థాయిలో మార్పులు తీసుకువస్తోందని తేలింది. ఈ మార్పుల కారణంగా, వారికి పుట్టే పిల్లల్లో ఆందోళన సంబంధిత ప్రవర్తనలు ఎక్కువగా కనిపించాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా, పరిశోధకులు మొదట మగ ఎలుకలకు కరోనా వైరస్ సోకేలా చేశారు. అవి పూర్తిగా కోలుకున్న తర్వాత, ఆరోగ్యంగా ఉన్న ఆడ ఎలుకలతో జత కట్టించారు. ఆశ్చర్యకరంగా, కరోనా బారినపడిన తండ్రి ఎలుకలకు పుట్టిన పిల్లలన్నింటిలోనూ అధిక స్థాయిలో ఆందోళన లక్షణాలు కనిపించాయి. ముఖ్యంగా, ఆడ పిల్ల ఎలుకల మెదడులోని హిప్పోక్యాంపస్ భాగంలో జన్యువుల పనితీరులో మార్పులు గుర్తిం చారు. జ్ఞాపకశక్తి, భావోద్వేగాలు, ఆందోళన వంటివాటిని నియంత్రించడంలో ఈ భాగం చాలా కీలకం. తండ్రి శుక్రకణాల్లోని కొన్ని ఆర్‌ఎన్‌ఏ అణువులను కరోనా వైరస్ మార్చేయడమే దీనికి కారణమని పరిశోధకులు తేల్చారు. ఈ ఆర్‌ఎన్‌ఏ అణువులు మెదడు అభివృద్ధికి సంబంధించిన జన్యువులను నియంత్రిస్తాయి. వీటిలో మార్పులు రావడం వల్ల పిల్లల నాడీ వ్యవస్థ ఎదుగుదలపై ప్రభావం పడుతోందని అధ్యయన సహ రచయిత్రి డాక్టర్ కరోలీనా గూబర్ట్ తెలిపారు. ప్రస్తుతానికి ఈ అధ్య యనం ఎలుకలపైనే జరిగినప్పటికీ, దీని ఫలితాలను తేలికగా తీసుకోలేమని పరిశోధక బృందానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ ఆంథోనీ హన్నన్ హెచ్చరించారు.

## లావ్రే మ్యూజియంలో నెపోలియన్ కాలంనాటి ఆభరణాలు చోరీ



**ప్యారిస్, అక్టోబరు 19:** ప్రపంచప్రఖ్యాత ప్యారిస్‌లోని లోవ్రే మ్యూజియంలో నెపోలియన్ కాలం నాటి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. కేవలం ఏడునిమిషాల్లోనే గ్యాస్ కట్టర్ల సాయంతో దొంగలు మ్యూజియంలోకి చొరబడి విలువైన వస్తువులు దొంగిలించుకునిపోయారు. ఆదివారం తెల్లవారుజామున ఈ దోపిడీ జరిగిందని ఫ్రాన్స్ మంత్రి రాచిడా దాతి వెల్లడించారు. మ్యూజియం సిబ్బంది ఎవరికీ గాయాలు కాలేదన్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున మ్యూజియం మూసివేసామన్నారు. ఒకవైపు మ్యూజియంలో నిర్మాణపనులు జరుగుతున్నాయని, దుండగులు అక్కడి నుంచే మ్యూజియంలోపలికి వచ్చారన్నారు. అనంతరం సరుకురవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారని, నెపోలియన్ కాలంనాటి వస్తువులు ఆభరణాలున్న గ్యాలరీ అద్దాలు పగలగొట్టి తొమ్మిది విలువైన వస్తువులు దోచుకునిపోయారని తెలిపారు. గతంలో కూడా అనేకమంది దుండగులు ఆర్ట్‌మ్యూజియంలో చోరీకి ప్రయత్నిం చారు. 1911లో మ్యూజి యంలో లియోనార్డో డావిన్సీ మోనాలిసా చిత్రాన్ని మాజీ కార్మికుడు విన్సెంజో పెరుగ్గియా దొంగిలించాడు. రెండేళ్లపాటు విచారణ జరిపిన అధికారులు ఆతడినుంచి రికవరీచేసారు. 1983 లో మ్యూజియంనుంచి రెండు ప్రాచీన కవచాలు దొంగలించారు. నాలుగుదశాబ్దాల తర్వాత అధికారులు వాటిని గుర్తించారు. మెసపుటో నియా, ఈజిప్టుకు చెందిన అనేక వస్తువులు, వివిధ రాజ్యాలకు సంబంధించినచిత్రాలు, శిల్పాలు వంటివి ఈ మ్యూజియంలో ఉన్నాయి. మోనాలిసా, వీనస్ డిఇలో వింగ్డ్ విక్టరీ ఆఫ్ సమోత్రేస్, వైర్సెల్లెస్ దయానా వంటిప్రముఖ కుడ్యాలు ఇందులో ఉన్నాయి. సుమారు 30వేల మందికిపైగా ఈ మ్యూజియంను ప్రతినిత్యం సందర్శిస్తారు. 33వేలకుపైగా కళాకృతులు, కుడ్యచిత్రాలు, విలువైన ఆభరణాలు ఈ పురావస్తుశాలలో భద్రపరుస్తారు. దొంగిలించుకు పోయిన ఆభరణాలు వెలకట్టలేనివని దుండగులు హైడ్రాలిక్ నిచ్చెన సాయంతో అపోలో గ్యాలరీ లోకి వచ్చారని మంత్రి తెలిపారు. అపోలో గ్యాలరీ అంటేనే ఫ్రెంచ్ రాజుల ఆభరణాలు ఉంటాయి. లోపలికి డిస్క్ కట్టర్ ఉపయోగించి ప్రవేశించారు. మొత్తం ఆపరేషన్ కేవలం ఏడే ఏడు నిమిషాల్లో ముగించుకుని వెళ్లిపోయారు. అయితే దొంగిలించిన వాటిలో ఒక ఆభరణం బయట పడేసి ఉండటంతో దాన్నిబట్టి నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను దొంగిలించినట్లు తెలుస్తోంది.

## సంక్షిప్తంగా..

### భారత్ సరిహద్దుల వరకూ పరిగెత్తిస్తాం: పాక్‌కు హెచ్చరిక



**దోహా, అక్టోబరు 19:** పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలకు ఇక తెరపడింది. అయితే కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి ముందు పాకిస్థాన్ అఫ్ఘానిస్థాన్‌ల దేశాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఆ సందర్భంలో అఫ్ఘానిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మహమ్మద్ నబీ ఒమారి పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రత్యర్థి ఎలాంటి ఆక్రమణకు పాల్పడినా తమ దళాలు వారిని భారత సరిహద్దు వరకు పరిగెత్తిస్తామని ఒమారి వ్యాఖ్యానించారు. పాక్టికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడి పౌరుల ప్రాణాలు తీయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆ దేశంలోని సైనిక నాయకత్వాన్ని విమర్శించారు. ఆ దేశ సైనిక పాలన ఇతరుల ఇష్టాలపై ఆధారపడి ఉంటుందని ఒమారి విమర్శించారు. ఇటీవల ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సానుభూతి పరుడిలా మాట్లాడిన వీడియోల గురించి ఆయన ప్రస్తావించారు. కొన్ని రోజులుగా అఫ్ఘాన్‌పాక్ సరిహద్దుల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది.

## డొనెట్స్క్ మాకిస్తే యుద్ధం ఆపేస్తాం: ట్రంప్‌తో భేటీకి ముందు పుతిన్ డిమాండ్





**వాషింగ్టన్, అక్టోబరు 19:** ఉక్రెయిన్‌లోని కీలక ప్రాంతమైన దొనెట్స్క్‌ను 11ఏళ్లుగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్న రష్యా తాజాగా దీనిని తమకు అప్పగించి తీరాల్సిందేనని పట్టుబడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ మధ్య గత వారం జరిగిన సుదీర్ఘ ఫోన్‌కాల్ సంభాషణలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు వైట్‌హౌజ్ అధికారులు చెపుతున్నారు. ఇటీవల ఫోన్ కాల్‌లో పుతిన్ ఓ ప్రతిపాదనను ట్రంప్ ముందు ఉంచినట్లు తెలుస్తోంది. తమ సేనల ఆధీనంలో ఉన్న జపొరిజియా, ఖేర్సాన్ ఉక్రెయిన్‌కు అప్పజెప్పేందుకు పుతిన్ సానుకూలతను వ్యక్తం చేశారు. దీనికి ప్రతిగా దొనెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని కోరినట్లు తేలింది. ఈప్రాంతం పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతం, అపారమైన ఖనిజవనరుల నిల్వలున్నాయి. అలాగే బొగ్గుగనులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంపై రష్యా ఎప్పటినుంచో ఫోకస్ పెంచింది. అయితే ఈ డిమాండ్‌పై ట్రంప్‌మౌనం వహించారని సమాచారం. అలాస్కాలో జరిగిన ట్రంప్‌పుతిన్ భేటీతో పోలిస్తే తాజాగా జరిగిన ఫోన్‌కాల్‌లో రష్యా కొంత మెత్తబడినట్లు తెలుస్తోంది. పుతిన్‌తో ఫోన్ కాల్ మాట్లాడిన అదే రోజు ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో కూడా ట్రంప్ భేటీ అయ్యారు. నాడు అమెరికా అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో మాత్రం పుతిన్ డిమాండ్లను ప్రస్తావించలేదు. పుతిన్ డిమాండ్లపై ఉక్రెయిన్, ఐరోపా సానుకూలంగా లేనట్లు తెలుస్తోందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఎటువంటి ప్రయోజనం లేకుండానే శరీరంలోని ఓ భాగాన్ని ఇచ్చేసినట్లు ఉందని నిపుణులు అభివర్ణించారు. అయితే ఇప్పటికే ఉక్రెయిన్‌లోని ఐదోవంతు భూభాగాన్ని రష్యా ఆక్రమించారు. ఇదిలా ఉండగా మరోవైపు ఉక్రెయిన్‌కు సరికొత్త ఆయుధాలు ఇచ్చే విషయంలోనూ అమెరికా ఆచితూచీ వ్యవహరిస్తోంది. తోమహాక్ క్రూజ్ క్షిపణులే లక్ష్యంగా అమెరికాకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి నిరాశ ఎదురైంది. డొనాల్డ్ ట్రంప్‌తో శుక్రవారం వాషింగ్టన్‌లో జరిపిన చర్చల్లో తోమహాక్ క్షిపణుల సరఫరాపై అమెరికా తరఫున ఎలాంటి హామీ లభించలేదు. రష్యా, ఉక్రెయిన్ దేశాలు వెంటనే యుద్ధం ఆపాలన్న ప్రకటనతోనే ట్రంప్ సరిపుచ్చారు. దాదాపు 2500కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం గల తోమహాక్‌లను తమకు అమెరికా సరఫరా చేస్తే రష్యా సైనిక లక్ష్యాలపై దాడి చేసి ఆ దేశాన్ని శాంతి ఒప్పందంపై సంతకం చేసేలా ఒత్తిడి తెస్తామని ఉక్రెయిన్ కొద్దికాలంగా చెబుతోంది. ఇటీవల జెలెన్‌స్కీతో ట్రంప్ మాట్లాడుతూ పుతిన్‌కు చివరి హెచ్చరిక ఇస్తానని పేర్కొన్నారు. పుతిన్ నిజంగా శాంతి చర్చలపై సీరియస్‌గా లేనట్లయితే, అమెరికా టొమాహాక్ దీర్ఘశ్రేణి క్షిపణులను ఉక్రెయిన్‌కు ఇస్తుందని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ఇటీవల ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో జర్నలిస్టులతో మాట్లాడిన సందర్భంలో ఈ విషయాన్ని వెల్లడించారు. టొమాహాక్‌ల క్షిపణులు వారి వైపు దూసుకెళ్లాలని రష్యా కోరుకుంటుందని తాను అయితే అనుకోవడం లేదని చెప్పారు. ఒకవేళ ఇదే ఇది యుద్ధంలో కొత్త దశ అవుతుందని తాను జెలెన్‌స్కీకి చెప్పినట్లు పేర్కొన్నారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు





**దుబాయి, అక్టోబరు 19:** దుబాయ్ నుంచి మంగుళూరు బయలుదేరిన ఇండిగో విమానంకు ముందుగా బాంబు బెదిరింపు వచ్చింది. ఆ తర్వాత ల్యాండింగ్ సమయంలో ప్రతికూల వాతావరణం ఎదురైంది. దాంతో అధికారులు ఆ విమానాన్ని దారిమళ్లించారు. ఆదివారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి మంగళూరుకు వెళ్లాల్సిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు సందేశాలు ఉండటాన్ని ప్రయాణికులు గుర్తించారు. వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో విమానాశ్రయ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేయించారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అది ఆకతాయిల బెదిరింపుగా అధికారులు ధ్రువీకరించారు. ఆ తర్వాత విమాన ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:25 గంటలకు బయలుదేరాల్సిన విమానం రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది.

## ఒకే వేదికపై ప్రేమించిన ఇద్దరినీ పెళ్లాడిన యువకుడు..



**చిత్రదుర్గ, అక్టోబరు 19:** కర్ణాటకలోని చిత్రదుర్గలో ఓ అరుదైన, వింత వివాహం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఒకే యువకుడు తాను ప్రేమించిన ఇద్దరు యువతులను ఒకేసారి, ఒకే వేదికపై పెళ్లి చేసుకుని స్థానికంగా చర్చనీయాంశంగా మారాడు. కుటుంబసభ్యుల పూర్తి అంగీకారంతో ఈ వివాహం జరగడం మరో విశేషం. చిత్రదుర్గ పట్టణంలోని జేజేహట్టి కాలనీకి చెందిన వసీం షేక్ (28) అనే యువకుడు ఇద్దరు యువతులతో ప్రేమాయణం నడిపాడు. సుమారు 13 ఏళ్ల క్రితం గోవాలో పనిచేస్తున్నప్పుడు షిఫా అనే యువతితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. ఆ తర్వాత ఏడేళ్ల క్రితం చిత్రదుర్గకు చెందిన జన్నత్ అనే యువతితో కూడా వసీంకు పరిచయమై, ఆమెతోనూ ప్రేమలో పడ్డాడు. ఇద్దరినీ ఇష్టపడిన వసీం, ఎవరినీ వదులుకోలేకపోయాడు. ఈ క్రమంలో ఇద్దరినీ వివాహం చేసుకోవాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడు. తన మనసులోని మాటను ఇరువైపులా కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత మూడు కుటుంబాల పెద్దలు కూర్చుని చర్చించుకుని ఈ పెళ్లికి అంగీకారం తెలిపారు.

## బెయిల్ బాండ్లు సమర్పించలేని ఖైదీలకు సుప్రీం కొత్త ఉత్తర్వులు

### జిల్లా న్యాయసేవాధికార సంస్థద్వారా ప్రభుత్వమే వారికి జమచేయాలన్న సూచన

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** దేశంలో జైళ్లలో మగ్గిపోతున్న విచారణలో ఉన్న పేద ఖైదీలకు సుప్రీం కోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నిందితులు బెయిల్ మంజూరు అయినప్పటికీ డబ్బులు లేక బెయిల్ బాండ్లు సమర్పించలేకపోవడంతో జైలులోనే ఉండిపోతున్న నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కొత్త నిర్ణయం ప్రకటించింది. ఏదైనా నేరం చేసి ఒక పేద వ్యక్తి అరెస్ట్ అయి, విచారణ ఖైదీగా జైలులో ఉండి బెయిల్ కోసం ష్యూరిటీ మొత్తం సమర్పించలేని పరిస్థితిలో ఉంటే సంబంధిత ప్రభుత్వం జిల్లా న్యాయ సేవల సంస్థ ద్వారా విడుదలకు అవసరమైన మొత్తాన్ని అందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ మేరకు ఒక ప్రత్యేకమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌వోపీ)రూపొందించింది. అమికస్ క్యూరీ సూచనలను చేర్చిన తర్వాత సుప్రీంకోర్టు కొత్త ఎస్‌వోపీ రూపొందించింది. వేలాది మంది విచారణలో ఉన్న ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీ బెయిల్ బాండ్లను సమర్పించకపోవడం (ష్యూరిటీతో కూడిన, షూరిటీ లేకపోయిన) వల్లే జైలులో మగ్గుతున్నారని తెలుసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుంది. అమికస్ క్యూరీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సూచనలను చేర్చిన తర్వాత న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌సీ శర్మల ధర్మాసనం కొత్త ఈ కొత్త ఎస్‌వోపీని సిద్ధంచేసింది. జిల్లా న్యాయ సేవల సంస్థ (డీఎల్ ఎస్ఏ) రూ.లక్ష వరకు పూచీకత్తు మొత్తాన్ని సమర్పించవచ్చని అయితే ట్రయల్ కోర్టు సమర్పించాల్సిన ష్యూరిటీ రూ. 1 లక్ష కంటే ఎక్కువగా నిర్ణయించినట్లయితే, ఆ మొత్తాన్ని తగ్గించడానికి దరఖాస్తును దాఖలు చేయాలని ధర్మాసనంపేర్కొంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా విచారణలో ఉన్న ఖైదీకి బెయిల్ మంజూరు అయినప్పటికీ ఏడు రోజుల్లోపు జైలు నుండి విడుదల కాకపోతే, జైలు అధికారులు డీఎల్ఎస్ఏ కార్యదర్శికి తెలియజేయాల్సి ఉంటుంది. దీంతో డీఎల్ఎస్ఏ కార్యదర్శి వెంటనే ఆ ఖైదీ సేవింగ్స్ అకౌంట్‌లో నిధులు ఉన్నాయో లేదో ధ్రువీకరించడానికి ఒక వ్యక్తిని నియమిస్తారు. అయితే నిందితుడి వద్ద డబ్బు లేనట్టుగా తేలితే జిల్లా స్థాయి సాధికార కమిటీ నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజుల వ్యవధిలోపు డీఎల్ఎస్ఏ సిఫార్సుపై పూచీకత్తు కోసం నిధులను విడుదల చేయమని నిర్దేశిస్తుంది. విచారణలో ఉన్న ఖైదీకి పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఆర్థిక సహాయం ప్రయోజనాన్ని అందించాని సాధికార కమిటీ సిఫార్సు చేసిన కేసులకు, ఒక ఖైదీకి రూ. 50,000 వరకు అవసరమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా ఏదైనా ఇతర సూచించిన పద్ధతి ద్వారా డ్రాచేసి సంబంధితకోర్టుకు అందుబాటులో ఉంచాలని ఆదేశించవచ్చని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

## బయలుదేరే ముందు సర్వీసు రద్దుచేసిన ఎయిరిండియా

**మిలాన్, అక్టోబరు 19:** స్వదేశానికి వెళ్లి తమ వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని అంతా అనుకుకుంటున్న కొన్ని గంటలకే భారత్ వెళ్లే విమాన సర్వీస్ రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా సంస్థ ప్రకటించింది. ఈనెల 17వ తేదీన ఇటలీలోని మిలాన్ నగరం నుంచి 256 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బందితో ఏఐ 138 విమాన సర్వీసు న్యూఢిల్లీకి బయలుదేరాల్సి ఉంది. చివరి నిమిషంలో ఈ విమాన సర్వీసును రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. దీనిపై ఎయిర్ ఇండియా స్పందించింది. విమానంలో సాంకేతిక సమస్య ఏర్పడిందని తెలిపింది. ప్రయాణికులు, విమాన సంస్థ సిబ్బందికి భద్రత కల్పించడానికే తాము తొలి ప్రాధాన్యత ఇస్తామని అందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.

## సిఎంకు విఆర్ఓ అసోసియేషన్ కృతజ్ఞతలు

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు స్వాగతించి, హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రుల కమిటీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం కనీసం నాలుగు డిఏలలో రెండు డిఏలను ప్రకటించి, పిఆర్సీపై కమిటీ వేస్తారని ఆశించామని, కానీ కేవలం ఒక డిఏ, ప్రకటించడం పట్ల ఉద్యోగులు అనుకున్నంత సంతృప్తిగా లేరని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల ఇతర సమస్యలు పరిష్కరించాలని, పిఆర్సి కమిషన్ ప్రకటన, పాతబకాయలు విడుదల చేయాలని కోరారు.



దియా మేకింగ్ దీపావళి సంబరాల్లో దీపాలతో ఓ బాలిక

## విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో దీపావళి సంబరాలు

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ గ్రంథాలయ సంస్థ ఆదేశాలకు అనుగుణంగా విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో ప్రతి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా దియా మేకింగ్ దీపావళి సంబరాలు నిర్వహించారు. చిన్నారులకు దీపావళి దాని ప్రాముఖ్యతను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీవి పూర్ణచందు మాట్లాడుతూ దీపావళి మహిళా శక్తికి, స్వేచ్ఛకు ప్రతీక దుష్ట శిక్షణ చేసేది భగవంతుడు అంటే పురుష వాచకంగా ఉంది. అందుకనే స్త్రీలు కూడా శక్తివంతులే దుఃఖ శిక్షణ చేయగలరు అని నిరూపించడానికి సత్యభామను సృష్టించారు నిజమైన మహిళా దినోత్సవంగా దీపావళిని జరుపుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి రమాదేవి మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలిగితేయటం కోసం పండగల ప్రాముఖ్యత కలవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎంతో క్రియేటివిటీగా కొబ్బరి చిప్పలతో, పిండితో, స్పూన్స్‌తో వివిధ ఆకృతులతో దీపాలను తయారుచేసి అందరిని అబ్బురపరిచారు. విజేతలకు పూర్ణచంద్ బహుమతులు అందజేశారు.

# కుప్పానికి 'సుర్బానా'చే మాస్టర్ ప్లాన్



- పట్టణ సుందరీకరణ, రోడ్లు, మౌలిక వసతుల కల్పనపై ఫోకస్
- ఇప్పటికే రూ.92 కోట్ల నిధులు మంజూరు

**కుప్పం, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గ కేంద్రం అయిన కుప్పం మున్సిపాలిటీని దేశంలోనే ఓ మోడల్ మున్సిపాలిటీగా మార్చుతామని ఇదివరకే ప్రకటించిన విషయం విదితమే. ఈనేపథ్యంలో కుప్పం పట్టణాన్ని ఓ సుందర పట్టణంగా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. కుప్పం మున్సిపాలిటీ రూపురేఖలు మార్చేందుకు సింగపూర్ దేశంకు చెందిన ప్రముఖ సంస్థ 'సుర్బానా జురాంగ్' ముందుకు వచ్చింది. ఈ సంస్థ మున్సిపాలిటీ అభివృద్ధికి తగు మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఇటీవలే సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధుల బృందం కుప్పంలో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌తో కలసి పట్టణాన్ని పరిశీలించింది. సుర్బానా సంస్థ నగరాలు, పట్టణాల్లో ప్రజలకు అనుగుణంగా వారు నివశించే ప్రాంతాలను పర్యావరణ సంహితంగా కార్యాచరణ రూపొందిస్తుంది. ఈ సంస్థ సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, చైనా, హాంకాంగ్, యుకె, యుఎస్ఎ, ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల్లో వివిధ నగరాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడంతో పాటు ఫ్యూచర్ సిటీల నిర్మాణంలో భాగస్వామ్యం వహించింది. నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణ అభివృద్ధికి సురా ్బనా సంస్థ మాస్టర్ ప్లాన్ రూపొందించనుంది. పట్టణ సుందరీకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు, పట్టణంలో 12 సర్కిళ్ల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నారు. వీటితో పాటు పట్టణంలో మాల్ స్ట్రీట్ ఏర్పాటుకు కూడా ఈ ప్లాన్‌లో చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. పట్టణ జనాభా సుమారు 40-45వేలు ఉండగా భవిష్యత్తులో జనాభా పెరుగుదల, ఇతర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణాన్ని ఓ సమగ్ర ప్లాన్‌తో అభివృద్ధి చేసేలా ఈసంస్థ డిజైన్ చేయనుంది. తద్వారా కుప్పం మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో కీలకం కానుంది.

కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు దాదాపు 92.20 కోట్ల రూపాయల నిధులు ఇదివరకే మంజూరు చేశారు. ఈనిధులతో సుమారు రూ.22 కోట్లతో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.3 కోట్లతో ఎల్‌పిజి బర్నింగ్ యూనిట్ పనులు మొదలయ్యాయి. త్వరలోనే పట్టణంలోని సెంట్రల్ పార్క్ రూ.10 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. అలాగే డికెపల్లి పార్క్, రోడ్ల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులు మొదలుకానునా ్నయి. కుప్పంలో రూ.70 కోట్లతో అత్యాధునిక బస్‌స్టేషన్ నిర్మాణం సైతం అతి త్వరలో జరగనుంది. మున్ముందు సిఎం చొరవతో ఓ కొత్త కుప్పాన్ని చూస్తామనడం అతిశయోక్తి కాదు.



# నేటి నుంచి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయల సీమ జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాలకు నేటినుంచి మరిన్ని పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06207 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 20న సోమవారం సాయంత్రం 07:40 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం ఉదయం 07:30 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 06208 ఎక్స్‌ప్రెస్ గుల్బర్గా నుంచి ఈనెల 21న మంగళవారం ఉదయం 08:35 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 08:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. అలాగే ఈనెల 21న మంగళవారం రాత్రి బెంగళూరు కంటోన్మెంట్ నుంచి రాత్రి 10:10 గంటలకు బయలుదేరి బుధవారం ఉదయం 09:00 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈనెల 22న బుధవారం ఉదయం 10:45 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 10:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

### విశాఖ- చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్ళే నెంబర్ 08541 ప్రత్యేక రైలు ఈనెల 21 మంగళవారం సాయంత్రం 05:30 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి బుధవారం ఉదయం 08:00 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 08542 ప్రత్యేక రైలు ఈనెల 22న బుధవారం మధ్యాహ్నం 03:30 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి గురువారం ఉదయం 07:00 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో నిలుస్తాయి.

### దర్భాంగ- యశ్వంతపూర్ ప్రత్యేక రైళ్లు

ఈనెల 20 నుంచి నవంబర్ 17 వరకు సోమవారాల్లో దర్భాంగ నుంచి యశ్వంతపూర్‌కు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. 05541 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ దర్భాంగ నుంచి సోమవారం మధ్యాహ్నం 03:35 గంటలకు బయలుదేరి, గురువారం తెల్లవారు జామున 03:30 గంటలకు యశ్వంతపూర్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 05542 ప్రత్యేక రైలు ఈనెల 23 నుంచి నవంబర్ 20 వరకు గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి మధ్యాహ్నం 02:15 గంటలకు బయలుదేరి ఆదివారాల్లో తెల్లవారుజామున 04:30 గంటలకు దర్భాంగ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు రామగుండం, కాజీపేట, కాచిగూడ, మహబూబ్‌నగర్, డోన్, ధర్మవరం, హిందూపురం, యలహంక స్టేషన్లతోపాటు బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# దేవుడి మాన్యం భూములను వేలం వేస్తే ఊరుకోం

### - వాకాడులో రైతులకు నేదురుమల్లి భరోసా



**వాకాడు, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దేవుడి మాన్యం భూములను ప్రభుత్వం ఇష్టానుసారంగా వేలం వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. భూముల వేలంపాటలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదని తీవ్రంగా తప్పుపట్టారు. వాకాడులో నేదురుమల్లి నివాసంలో దేవుడు మాన్యం భూములను చేసుకుంటున్న దళిత రైతులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవుడు మన్యం ఎన్నో సంవత్సరాలు నుండి లీజుకు చేస్తున్నామని పండించిన పంటల్లో దేవాలయాలకు పన్ను కడుతున్నామని చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మమ్మల్ని అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. అనంతరం రామ్‌కుమార్ రెడ్డి రైతులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శ్రీనాగేశ్వరస్వామి, శ్రీఅళఘనాథస్వామి, కోదండ రామస్వామి వార్ల భూములను వాకాడు గ్రామపంచాయతీ చెందిన దళిత రైతులు కొన్ని సంవత్సరాల నుండి ఆ భూములను నిబంధన ప్రకారం కష్టమొచ్చిన, నష్టం వచ్చిన లీజు కడుతూ భూమిని సాగు చేసుకుంటూ ఉన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కూడా లీజు కట్టి రసీదులు కూడా తీసుకున్నారు. అయితే 6వ తేదీన 24 ఎకరాల భూమికి వేలంపాట వేస్తామని నోటీసు ఇచ్చారు. దాని ప్రకారం లీజు చేస్తున్న దళిత రైతులందరూ ఆ వేలంపాటలో పాల్గొన్నారు. ఆ వేలంపాటలో 8000 రూపాయలు లీజుగా నిర్ణయించారు. అయితే వేలంపాట ఆపేశారు, భూమి అయితే ఇవ్వలేదు, అయితే ఏ కారణం లేకుండా 6వ తేదీన వేలంపాట ఆపేశారు. తాను ఆరోజు వేలంపాట వేసేటప్పుడు పద్ధతి ప్రకారం వేయాలని తెలియజేశాను. కానీ మరల మరుసటి రోజే 7వ తేదీన 65 ఎకరాలు భూమిని వేలం వేస్తామని అన్నారు. అప్పుడేమో 24 ఎకరాలు అన్నారు. ఇప్పుడు 65 ఎకరాలు అన్నారు. అప్పుడు లేని భూమి ఇప్పుడు ఎలా వచ్చింది అని అన్నారు. దీన్నిబట్టి ఎక్కడ పారదర్శకంగా వేలం వేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. 14 రోజులవుతున్న ఇంతవరకు ఏ కారణం చేత వేలంపాట ఆపినారో ప్రజలకు తెలియజేయలేదని అన్నారు. దళిత రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న గూడూరు ఎమ్మెల్యే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వేలంపాట గురించి కోర్టుకు కూడా వెళ్లారు. ఈనెల 27న వాయిదా కూడా ఉందని అన్నారు. పద్ధతి ప్రకారం చేయకుండా ఉంటే గెలవబోయేది వైయస్సార్సీపీ పార్టీ అన్యాయం చేసిన అధికారులకు చిక్కులు తప్పని హెచ్చరించారు.



శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలలో కవిత దంపతులు

## తెలంగాణాకు కెసిఆర్ పాలన స్వర్ణయుగం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** పదేళ్ళ కెసిఆర్ పాలన తెలంగాణాకు స్వర్ణయుగం అని ఎమ్మెల్సీ కల్వకుంట కవిత అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత కుటుంబ సమేతంగా జరిపించుకున్నారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక రాహుకేతు దోష నివారణ పూజలను ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత మృత్యుంజయ ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ళ పాలన స్వర్ణయుగంగా మారిందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాజకీయంగాను తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో యాత్ర చేపట్టబోతున్నట్లు కవిత ప్రకటించారు. యాత్రలో ప్రజలతో మమేకమౌతున్నట్లు వివరించారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని యాత్రను కొనసాగించనున్నట్లు ప్రకటించారు. తాను ఏర్పాటు చేసిన పార్టీ నిర్మాణాన్ని రానున్న రోజుల్లో ప్రజలే నిర్ణయిస్తారని కవిత అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి కెసిఆర్ కుమార్తె కల్వకుంట కవిత కుటుంబసభ్యులతో రాగా ఆమెకు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి సారధ్యంలో స్వాగతం పలికారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు, మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మైనారిటి నాయకులు పఠాన్ ఫరీద్‌ఖాన్, అస్లాం, సాగిరాబీ, షర్మిలాఠాగూర్ తదితరులు స్వాగతం పలికారు.

# ఈతల పోటీల్లో జగ్గయ్యపేట బాలలు భళా

### - స్వర్ణ, రజతం, కాంస్యం పతకాలు కైవసం

**జగ్గయ్యపేట, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఎలైట్ స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం పలు కేటగిరీల్లో నిర్వహించిన ఈతల పోటీల్లో బాలలు తమ ప్రతిభ ప్రదర్శించి విజయదుంధుభి మోగించారు. యువ కోచ్ పొట్టాబత్తిన సందీప్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన బాలలు మొత్తం ఆరు పతకాలు సొంతం చేసుకున్నారు. బూదవాడ ఆదిత్యబిర్లా పబ్లిక్ స్కూలు విద్యార్థిని సామినేని కార్తీక 12 సంవత్సరాల పైబడిన కేటగిరిలో 50, 100 మీటర్ల పోటీల్లో స్వర్ణ పతకాలు, 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో 1 రజితం సాధించింది. అలాగే స్థానిక చేగు విద్యాలయ విద్యార్థి కూచిపూడి రేవంత్‌రామ్ 50, 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో రెండు కాంస్య పతకాలు సాధించాడు. వీర్ల హేమశ్రీసాయి 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో 1 కాంస్యం సాధించింది. ఈసందర్భంగా విజేతలను వారి తలిదండ్రులను స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ వ్యవస్థాపకులు కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు- లక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు మండవపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, స్విమ్మర్స్ కో-కన్వీనర్ - సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు అభినందించారు.



పతకాలు సాధించిన చిన్నారులు, కోచ్ సందీప్

# దారుణంగా పడిపోయిన నిమ్మ

### గిట్టుబాటు ధర అందట్లేదని రైతాంగం ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** నిమ్మ రైతులు కనీవినీ ఎరుగని రీతిలో నష్టాలను చవిచూస్తున్నారు. గతేడాది ఇదే సమయంలో కిలో వంద రూపాయలకు పైగా పలికిన నిమ్మ ధర ప్రస్తుతం దారుణంగా పతనమై కిలో 15 నుంచి 20 రూపాయలకే పరిమితమైంది. ఈ ఊహించని ధరల పతనంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఏడాదిన్నర పాటు మార్కెట్లో నిమ్మ ధరలు ఆశా జనకంగా ఉండటంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ప్రస్తుతం ఒక్కసారిగా ధరలు తగ్గడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఇదే సమయంలో కిలో 100 రూపాయల నుంచి 200 రూపాయల వరకూ పలికిన ధర ఇప్పుడు 20 రూపాయల కంటే తక్కువగా ఉండటం రైతులను ఆందోళనలకు గురి చేస్తోంది. రాష్ట్రంలో పండే 90 శాతం నిమ్మ ఒక్క ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే సాగవుతోంది. ఇక్కడి నుంచే దిల్లీ, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు నిమ్మ ఎగుమతి జరుగుతుంది. ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉమ్మడి జిల్లాలో సుమారు 35 వేల ఎకరాల్లో నిమ్మ సాగు చేస్తూ లక్షల రూపాయల్లో ఖర్చు చేసిన రైతాంగం పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుతం ఒక బస్తా కాయలు రూ.50 నుంచి రూ.100 ఉండగా, పచ్చివి రూ.100 నుంచి రూ.200లకు మించి పలకడం లేదు. కూలీలు, ఆటో కిరాయిలు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో చాలా తోటల్లో కాయలు కోయకుండానే చెట్లకే వది లేస్తున్న దుస్థితి నెలకొంది. లక్షలు వెచ్చించి తోటలు కొన్నవారు, అధిక మొ త్తంలో కౌలుకు తీసుకున్నవారు అప్పులపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పెట్టిన పెట్టుబడిలో సగం కూడా దక్కడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు, దళారులు కుమ్మక్కై కృత్రిమంగా ధరలు తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు అకాలవర్షాలు కూడా పంటదిగుబడి, నాణ్యతపై ప్రభావం చూపా యని, ఇది కూడా ధరల పతనానికి కొంత కారణమని చెబుతున్నారు.

### కానిస్టేబుల్ హత్య కేసు నిందితుడు

# రియాజ్ బతికే ఉన్నాడు

### ఎన్‌కౌంటర్ వార్త అవాస్తవం : నిజామాబాద్ సిపి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19, నిజామాబాద్:** కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో ట్విస్ట్ నెలకొంది. నిందితుడు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేసి నట్లు వార్తలు గుప్పుమన్నాయి. సారంగపూర్ అటవీ ప్రాంతంలో పోలీసులు అతన్ని ఎన్‌కౌంటర్ చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే, ఎన్‌కౌంటర్ ఘటనపై నిజామాబాద్ సీపీ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రచారం జరుగుతున్నట్లుగా నిందితుడు రియాజ్‌పై ఎలాంటి కాల్పులు జరపలేదని స్పష్టం చేశారు. రియాజ్ ప్రాణాలతోనే ఉన్నాడని తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తుండగా పట్టుపడ్డాడని, అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అయితే ఓ వ్యక్తితో జరిగిన ఘర్షణలో రియాజ్‌కు గాయాలయ్యాయని సీపీ పేర్కొన్నారు. రియాజ్‌కు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని, అతని ప్రాణాలతోనే ఉన్నారని తేల్చి చెప్పారు. నిజామాబాద్‌లోని సారంగపూర్ సమీపంలో ఎప్పుడో రోడ్డు ప్రమాదానికి గురై నిరుపయోగంలో ఉన్న ఒక లారీలో నిందితుడు రియాజ్ దాక్కున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. శనివారం రాత్రి నుంచి 9 బృందాలతో పోలీసులు రియాజ్ కోసం గాలించారు. ఎట్టకేలకు రియాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు తప్పించుకునే క్రమంలో రియాజ్, మరో యువకుడికి ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో రియాజ్‌కు గాయాలైనట్లు సమాచారం.

### జెఇఇ మెయిన్ పరీక్షల

# షెడ్యూల్ విడుదల

### జనవరి 21 నుంచి 30 వరకు మొదటి సెషన్

### ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఎన్‌టిఏ నోటిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటిలు, ఎన్ఐటీల్లో ఇంజి నీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) జాతీయ స్థాయిలో జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఈఈ) (మెయిన్) పరీక్షను నిర్వహి స్తున్న సంగతి తెలిసిందే. ప్రతి ఏడాది రెండు విడతలుగా జెఈఈ మెయిన్ పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా జెఈఈ మెయిన్- 2026 మొదటి సెషన్ పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తులను శనివారం నుంచే స్వీకరించడం ప్రారంభించినట్టు ఎన్‌టిఏ ప్రకటించింది. సిబిటి విధానంలో జెఇఇ మెయిన్-2026ను రెండు సెషన్‌లలో (జనవరి, ఏప్రిల్ 2026) నిర్వహించనుంది. ఇందుకు సంబంధించి సెషన్1 కోసం ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ ఎన్‌టిఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు ఎన్‌టిఏ డైరక్టర్ ఎగ్జామ్స్ ప్రకటించారు. రెండో సెషన్‌కి సంబంధించిన పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి చివరి వారం నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. ఆధార్‌తోపాటు, మెమో ఆధారంగా ఉన్న పేర్లను నమోదు చేసుకునే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శ్రీ మహాలక్ష్మి యాగం



రద్దీగా వున్న క్యూలైన్లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగాన్ని వేదోక్తంగా నిర్వహించారు. వేదపండితులు వేదనాదాలు పఠిస్తూ పూర్ణాహుతులు సమర్పించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్ దంపతులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సకల లోకాల రక్షణార్థం ఆదివారం దుర్గమ్మవారి ఆలయంలో సూర్యోపాసన సేవను నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

### నిత్యాన్నదానానికి విరాళాలు:

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లికి చెందిన బి ప్రసాద్ తమ కుటుంబంతో కలిసి రూ.2,01,116ల విరాళాన్ని నాగసాయి మోక్షిత్ పేరిట ఆదివారం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.



సూర్యోపాసన నిర్వహిస్తున్న దృశ్యం

# కళాకారులు ప్రతిభా దీపాలు వెలిగించాలి

### తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు
### తెలంగాణ సామాజిక చైతన్య కార్యక్రమం 'ప్రభాత భేరి' ఆవిష్కరణ
### సమాజ రుగ్మతలు పారద్రోలే రచనలకు ఆహ్వానం



తెలంగాణ సామాజిక చైతన్య ప్రభాతభేరి కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొ. కోదండరాం, నరసింహారెడ్డి, అలేఖ్య, వెన్నెల, శివకుమార్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 19, ప్రభాతవార్త :** కవులు, కళాకారులు తమలోని ప్రతిభా దీపాన్ని సరి కొత్తగా వెలిగించి సంస్కరణ వెలుగులు విరాజిల్లేలా వ్యాపింపజేయాలని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. రవీంద్రభారతిలో తెలంగాణ సామాజిక చైతన్య కార్యక్రమం ప్రభాతభేరికి మంత్రి అంకురార్పణ చేస్తూ సమాజ రుగ్మతలు పారద్రోలేలా సాహిత్య కళారూపాల రచనలను కవులు, కళాకారుల నుండి ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణారావు తెలంగాణ సాంస్కృతిక సలహా మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నర సింహారెడ్డి, సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుం జాల, తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు జి.వి.వెన్నెల, ప్రముఖ దర్శకుడు బి.నర్సింగరావు, ప్రసిద్ధ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ తొలి అధ్యక్షుడు బాద్మి శివకుమార్, ప్రసిద్ధ కవులు, సాహితీవేత్తలతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రసంగిం చారు. శతాబ్దాల కాలం నుండి తెలంగాణ కళలకు కాణాచి అని, ఏడువందల ఏళ్లక్రితం నుండే వెల్లివిరుస్తున్న సాహిత్య కళావైభవాన్ని విశదీకరించారు. కళలు మనస్సును, సామూహికంగా మనుషుల్ని కదిలిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన పాత్ర సూత్రధారులుగా యావత్ సమాజాన్ని ఆట పాట మాటల ద్వారా సంఘటితంచేసి ఆశక్తితో రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ క్రమంలో అందర్నీ భాగస్వాములనుచేసి కార్యోన్ముఖులను చేయాలనే సంకల్పమే ప్రభాతభేరి లక్ష్యమన్నారు. అయితే కవులు కళాకారులెంత కష్టపడినా, ప్రభుత్వాలు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నా ఏదెంత జరగాలో అది జరగనిస్థితి కళ్లకుకొటొచ్చినట్లు కనబడుతుంది. రాష్ట్రసాధనలో అమరవీరులైన వారి ఆశ, ఆశయాలను నెరవేర్చడంలో గానుగెద్దుల్లా తిరిగితే ప్రయోజనంలేదు... అనైతిక ధోరణులు, అవాంఛనీయ దుస్సంఘటనలు, రుగ్మతలు నానాటికీ పెరిగిపోతూనే ఉన్నాయి... ఇకనైనా మార్పు రావాల్సిందే. ఏ నిర్ణయమైనా ఒకటికి పదిసార్లు ఆలోచించాలి కానీ నేడు గుడ్డెద్దు చేనులోపడ్డట్టు వ్యవహారాలు నడుస్తున్నాయి. ప్రాధాన్యతలు మరిచిపోయి మన సంస్కృతి, ఆలోచనలు మంటకలిసి పోయి వ్యసనాలు, దురలవాట్లు, వావివరసలు పోయి అత్యాచారాలు, అనవసర ఖర్చులతో ఆర్థికభారం ఎక్కువై అప్పులపాలై బజారున పడిపోతున్నాం. వీటన్నింటినీ రూపుమాపడం ప్రభుత్వ బాధ్యతేకాదు అన్ని సంఘాలతోపాటు ప్రతీ తల్లిదండ్రులపైనా ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం కవులు, కళాకారులు తమ కలాలకు పదునుపెట్టి, కాళ్లకు గజ్జెలుకట్టి సంస్కరణలో కోసం పాటనో, లఘునాటికలు, కవితలు, రచనలు, ఏకపాత్రాభినయాలు, వీధినాటికలు, బుర్ర, హరికథలు, గేయరూపకాలు ఇలా ఏదోఒక కళారూపం, సృజనాత్మక రచనలతో రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రభుత్వం వాటిని స్వీకరించి ప్రచారం మీద్వారానే చేయిస్తామని విన్నవించారు. ఈ విషయంలో అందరం అంకిత భావంతో ముందుకు పోదామని పిలుపునిచ్చారు. అందుకోసం మీ సృజన రూపాల రచనలను తెలంగాణ సాహిత్య అకాడమీ, కళాభవన్, రవీంద్రభారతి ప్రాంగణం, సైఫాబాద్, హైదరాబాద్ చిరునామాకు అందజేయాల్సిందిగా మంత్రి కోరారు. కోదండరాం మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలు, దురలవాట్లు, సంక్షోభం, దుష్పరిణామాలు రూపుమాపాల్సిన అవసర ముందని, దీనికి సాహిత్య కళారూపాలను వాడుకోవాలన్నారు. అలేఖ్య పుంజాల పిల్లలకు చిన్నతనం నుండే కళారూపాల ద్వారా మార్పు తీసుకునేందుకు పాఠశాలల్లోనే నేర్పించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. జి.వి.వెన్నెల మనం పిల్లల గుండెల్లో కలుపుమొక్కలా లేక తులసి మొక్కలు నాటుదామో ఆలోచించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి చేతులమీదుగా సాంస్కృతిక సారధి ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఆవిష్కరింపజేశారు.



## న్యూఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాల్సిందే!

### ఢిల్లీ మంత్రి కపిల్‌మిశ్రాకు విహెచ్‌పి లేఖలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** దేశరాజధాని న్యూఢిల్లీ నగరం పేరును 'ఇంద్రప్రస్త'గా మార్చాలని విశ్వహిందూపరిషత్ ఆదివారం డిమాండ్‌చేసింది. ఢిల్లీ సాంస్కృతిక మంత్రి కపిల్‌మిశ్రాకు లేఖకూడా రాసింది. అలాగే ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును ఇంద్రప్రస్థఅంతర్జాతీయ విమానాశ్రయంగాను, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌ను కూడా ఇంద్రప్రస్థ రైల్వేస్టేషన్, షాజహానాబాద్ డెవలప్ మెంట్‌బోర్డును ఇంద్రప్రస్త డెవలప్‌మెంట్ బోర్డుగా పేర్లు మార్చాలని విహెచ్‌పి ఢిల్లీ మంత్రికి రాసిన లేఖల్లో వివరించింది. ప్రాచీన చరిత్ర, సంస్కృతికి ప్రతిబింబంగా ఢిల్లీనగరం పేరునిలుస్తుందని అందుకే ఇంద్రప్రస్థగామార్చాలని డిమాండ్‌చేస్తున్నట్లు వివరించింది. ఇంద్రప్రస్థ పేరు ఈనాడు కొత్తగా వచ్చింది కాదని ఐదువేల ఏళ్ల క్రితమే ఈ పేరు వాడుకలో ఉందని ఢిల్లీ విహెచ్‌పి కార్యదర్శి సురేంద్రకుమార్ గుప్తా అన్నారు. ఢిల్లీ వారసత్వ సాంప్రసదాయం అంతాకూడా కోటలు, దేవాల యాలు, హిందూ రాజుల చుట్టూనే ఉండాలని నగరం మొత్తం చరిత్ర హిందూ సాంప్రదాయం ప్రతిబింబించేదిగా లేదని ఆయన పేర్కొన్నారు. పాండవుల కాలంలోని స్థలాలు, కోటలు ముస్లింలు దండయాత్రలు చేసి ఆక్రమించుకున్నారరని, అందువల్ల పాండవుల కాలంనాటి స్మృతిచిహ్నాలను ముస్లిం చిహ్నాల సమీపంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. కింగ్ హేమచంద్ర విక్రమాదిత్య పేరిట ఒక మిలిటరీస్కూలును కొనసాగించాలని గుప్తా డిమాండ్ చేసారు. చరిత్రకారులు, పరిశోధకులు ఇచ్చిన సలహాలు సూచనలు ఆధారంగానే పేర్లు మార్చాలని ప్రతిపాదిస్తున్నట్లు విహెచ్‌పి కార్యదర్శి వెల్లడించారు.

## మెట్రో ప్రయాణికుడి వద్ద బుల్లెట్

### యువకుడిపై పోలీసులు కేసు నమోదు



**కెపిహెచ్‌బికాలనీ, అక్టోబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మూసాపేట మెట్రోస్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన మహ్మద్ ఇక్కడి ప్రగతినగర్‌లో నివసిస్తూ ఓ ఫ్యాబ్రికేషన్ యూనిట్లో పనిచేస్తున్నాడు. శనివా రం రాత్రి మెట్రో రైలు ఎక్కేందుకు మూసాపేట స్టేషన్‌కు వచ్చాడు. ప్రవేశ ద్వారం వద్ద లగేజీ స్కానింగ్ కోసం బ్యాగును యంత్రంలో పెట్టగా, అందులో అనుమానా స్పద వస్తువు ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై బ్యాగును తనిఖీ చేయగా, అందులో 9 ఎంఎం బుల్లెట్ ఒకటి బయటపడింది. దీంతో భద్రతా సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనం తరం మెట్రో అధికారుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆ బుల్లెట్ యువకుడి వద్దకు ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. కాగా, గత నెల ఇదే మూసాపేట మెట్ర స్టేషన్లో ఓ యువతిపై ఆమె ప్రియుడు బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో మెట్రో స్టేషన్‌లో భద్రతా ఏర్పాటపై పయాణికులు ఆందోళన వ్యకం చేస్తున్నారు.

## రాష్ట్రాభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం

### సదర్ సమ్మేళనంలో సిఎం రేవంత్
### ఘనంగా జరిగిన దీపావళి సమ్మేళనం



**హైదరాబాద్ (ముషీరాబాద్), అక్టోబర్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, నమ్మినవారి కోసం ఎంత కష్టం వచ్చినా, నష్టం వచ్చినా యాదవులు అండగా నిలబడతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యతం వైభవంగా జరిగిన దీపావళి సమ్మేళనంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలం దరి మధ్య ఐక్యతను పెపొందిస్తూ యాదవ సోదరులు సదర్ ఉత్సవాలను నిర్వహించటం అభినందనీయమని, యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ సదర్ అని, ఎంతో చరిత్ర కలిగిన సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరినప్పుడు వెంటనే అమోదించటమే కాకుండానిధులు కేటాయించామని గుర్తు చేశారు. యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రంను ముందుకు తీసుకువెళ్తామని, వారికి ప్రభుత్వంలో ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తామని, ఆ బాద్యత పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. మీకు ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దగ్గరకు వచ్చి చెప్పాలని, మీ సమస్యలు ఏవి మా దృష్టికి తీసుకువచ్చినా, చిత్తశుద్ధితో పరిష్కరించే బాద్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే బాద్యత నాదని, హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడే బాద్యత మీ అందరిదీ అని, యాదవ సోదరుల సహకారంతోనే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. ఈ సదర్ ఉత్సవాలలో మంత్రులు పొన్నంప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్రఅధ్యక్షులు రాంచందర్‌రావు, మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ బరువుతో కుప్పకూలిన హోటల్

### ప్రమాదంలో ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు



**చిట్యాల రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** జాతీయ రహదారి పక్కన కొత్తగా నిర్మించిన ఓ హోటల్ పైకప్పు కూలిపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన విషాద ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిట్యాల ఎస్‌ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మాడ్గుల పల్లికి చెందిన తగుళ్ల వెంకన్న పెద్దకాపర్తి శివారులోని పెద్దచెరువు సమీపంలో 'డాంకిట్ ఫిల్టర్ కాఫీ' పేరుతో హోటల్ నిర్మించాడు. హోటల్ నిర్మాణంలో భాగంగా పైకప్పు రేకులపై 2వేల లీటర్ల సామర్థ్యం గల సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం హోటల్ ప్రారంభోత్సవం ఉండటంతో శనివారం రాత్రి వెంకన్న కుటుంబంతో కలిసి హోటల్‌లో బస చేశారు. అదేరాత్రి వాటర్ ట్యాంక్‌ను నీటితో నింపగా, తెల్లవారుజామున నీటి బరువును తట్టుకోలేక పైకప్పు రేకులు కూలిపోయాయి. లోపల నిద్రిస్తున్న వెంకన్న భార్య నాగమణి, కుమా రుడు విరాట్‌కృష్ణ, తల్లి పార్వతమ్మ, కూతురు నందిని తీవ్రంగా గాయపడ్డారు. వారిని నార్కట్‌పల్లి కామి నేని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నాగమణి (32), విరాట్ కృష్ణ (7) మృతి చెందారు. పార్వతమ్మ, నందిని పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై హోటల్ యజమాని వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మామిడి రవికుమార్ తెలిపారు. పెద్దకాపర్తి శివారులోని పెద్దచెరువు బఫర్ జోన్‌లో అనుమతులు లేకుండానే హోటల్ నిర్మించినట్టు సమాచారం.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినవారిపై చర్యలు

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలను అరికట్టడానికి హైదరాబాదు నగర ట్రాఫిక్ పోలీస్ విభాగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో అబిడ్స్, చిక్కడ పల్లి, సైఫాబాద్, గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబ డిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విచారణ నాంపల్లిలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో కొనసాగింది. ఈ విచారణలో 212 మంది నిందితులు హాజరయ్యారు. వీరిలో 187 మందికి ఒక్కొక్కరికి రూ. 3,100 చొప్పున జరిమానా విధించబడింది. అలాగే 25 మందికి కోర్టు జైలుశిక్షతో పాటు రూ.99,900 జరిమానా విధించింది. అలాగే, సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులలో 147 మంది నిందితులు హాజరయ్యారు. వీరిలో ప్రతి ఒక్కరికి రూ.1,100లు చొప్పున జరిమానా విధించబడగా, మొత్తం రూ. 1,61,700/ జరిమానా విధించబడింది. మైనర్ డ్రైవింగ్ కేసులలో ఏడుగురు నిందితులు హాజరై, ప్రతి ఒక్కరికి రూ. 2,100 చొప్పున జరిమానా విధించబడింది.

# ఎమ్మెల్యేల అర్హత వయసు 21 చేయాలి

- రాజ్యాంగ సవరణ అవసరం
- 'జూబ్లీ'లో ఓట్లు చీల్చేందుకే బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలు
- బిజెపికి బి టీమ్‌గా మారిన బిఆర్ఎస్
- రాజీవ్ సద్భావన యాత్ర సభలో ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు19:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు. ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీ టీమ్‌గా మారిందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలో ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే అర్హత వయసు 25 ఏళ్లుగా ఉందని, ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. అలాంటప్పుడు 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. ఓటుహక్కు 21 ఏళ్లు ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లుగా ఉందని,ఓటుహక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా 21 ఏళ్లకే పోటీ చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదింపజేస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు. సీడబ్ల్యూసీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీలోనూ సవరణ అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనూ మార్పులకు కృషిచేయాలని సల్మాన్ ఖుర్షీద్ కోరుతున్నట్లు తెలిపారు. దేశాన్ని నడిపేందుకు యువకులకు అవకాశం ఇవ్వాలని, 21 ఏళ్లకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సల్మాన్ ఖుర్షీద్ బాధ్యత తీసుకోవాలని కోరారు. గత 35 ఏళ్లుగా రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర జరుగుతోందని, గాంధీ భారతదేశానికి పర్యాయపదం అని తెలిపారు. భారత్‌లో అన్ని మతాల సహజీవనం స్ఫూర్తినిస్తుందని, గాంధీ కుటుంబం కూడా దేశానికి అదే విధంగా స్ఫూర్తి నిచ్చిందని పేర్కొన్నారు. బ్రిటీషర్లపై పోరాడిన మహాత్మాగాంధీని వారు ఏమీ చేయలేకపోయారని, స్వాతంత్య్రం వచ్చిన కొద్ది నెలల్లోనే మతతత్వ వాదులు గాంధీని పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. గాంధీని హత్య చేసిన వారు బ్రిటీషర్ల కంటే ప్రమాదకరమైన వ్యక్తులన్న రేవంత్ దేశ సమగ్రత, సమైక్యత కాపాడడానికి ఇందిరాగాంధీ అసువులు బాసారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ వారసత్వం, త్యాగాలను రాజీవ్‌గాంధీ పుణికిపుచ్చుకున్నారని, దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ఎంతో కృషిచేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మతసామరస్యం దెబ్బతీసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేటపుడు రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర చేశారన్నారు. దేశ సమగ్రత కాపాడడానికి గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశ సమగ్రత కోసం భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.



## దీపావళి పండుగకు పుట్టింటికి వెళ్తూ...

### బైక్‌ను ఢీ కొట్టిన కారు.. ముగ్గురు దుర్మరణం
### మృతుల్లో అక్క, తమ్ముడు, నాలుగేళ్ల చిన్నారి
### ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలో విషాదం

**ఆసిఫాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల పరిధిలోని వంజిరి గ్రామంకు చెందిన అక్కను ఆమె కుమారుడు (అల్లునికి) వాంకిడి మండలం బెండరకు చెందిన తమ్ముడు దీపావళి పండుగకు పిల్లలతో కలిసి ద్విచక్ర వాహనంపై పుట్టింటికి సంతోషంగా వెళ్తున్న క్రమంలో ఒక కారు వెనుక నుంచి ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన ఆదివారం ఆసిఫాబాద్ మండలంలో పండగ పూట విషాద ఘటన చోటు చేసుకుంది. ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ మండలంలోని వంజీరి గ్రామానికి చెందిన జగన్ (27), డోంగ్రి అను సూయ (32) ప్రజ్ఞశీల్ 4, మరో పాపతో కలిసి దీపావళి పండగను జరుపుకొనేందుకు వాంకిడి మండలం లోని బెండార గ్రామానికి బయలు దేరారు. బైక్ ఎక్కించుకొని బెండారకు వస్తున్న క్రమంలో మోతుగూడ సమీపంలో బైక్ ను కారు వెనుక నుంచి అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో జగన్‌తో పాటు అక్క అనుసూయ, మేనల్లుడు ప్రజ్ఞశీల్ అక్కడిక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న మరో పాప చికిత్స కోసం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరం దరూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రమాదం తెలుసు కున్న సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు సంఘటన స్థలం చేరుకొని కుటుంబసభ్యు లను పరామర్శించారు. ప్రమాదానికి కారణమైన వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# 'ధరణి' వల్లే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది

- దానిని రద్దు చేసి... భూభారతి
కొత్త విధానం తెచ్చాం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు19:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. శిక్షణ పొందిన సర్వేయర్లకు ఆదివారం శిల్పకళా వేదికలో లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గత కేసీఆర్ ప్రభుత్వం మీద సీఎం విమర్శలు గుప్పించారు.కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ తెచ్చిన ధరణి చట్టం.. కొందరికి చుట్టంగా మారిందని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకుని ఆధిపత్యం చెలాయించాలని చూశారు. తమ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి చట్టం మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి భూ భారతి అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. భూ సమస్యలు పరిష్కరించాలనే లైసెన్స్ సర్వేయర్లను తీసుకొచ్చామన్నారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హాయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిజిపిఎస్సీని ప్రక్షాళన చేశామని, ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశామని, త్వరలో గ్రూప్ 3,4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. దేశ జిడిపిలో తెలంగాణ వాటా ప్రస్తుతం 5 శాతంగా ఉందని, జిడిపిలో తెలంగాణ వాటా త్వరలోనే 10 శాతానికి చేరాలని కోరారు. ఉద్యోగులు కష్టపడితేనే.. ప్రజలు సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

## ఆసియా ఛాంపియన్‌షిప్..
# భారత్‌కు తొలి డబుల్స్ మెడల్స్



**న్యూఢిల్లీ:** ఆసియా పారా టిటి ఛాంపియన్‌షిప్-2025లో సోనాల్‌బెన్-రాజలక్ష్మి భారత్‌కు తొలిడబుల్స్ పతకాన్ని సాధించారు. చైనాలోని బీజింగ్‌లో ఆదివారం జరిగిన ఈ పారా ఛాంపియన్‌షిప్‌లో సోనాల్‌బెన్ పటేల్ మరియు రాజలక్ష్మి శంకర్ జనార్ధనమూర్తి జంట అద్భుత ప్రదర్శన చేశారు. మహిళల డబుల్స్ క్లాస్ డబ్ల్యూడి5 లో ఈ జంట వారి సింగిల్ రౌండ్ రాబిన్ గ్రూప్‌లో 2 విజయాలు, 2 ఓటములతో మూడవ స్థానంలో నిలిచిన తర్వాత కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ వారం ప్రారంభంలో మహిళల సింగిల్స్ క్లాస్ 3 విభాగంలో కాంస్య పతకం గెలిచిన తర్వాత ఇదే ఈవెంట్‌లో సోనాల్బెన్ సాధించిన రెండవ పతకం ఇది. ఈ జంట టోర్నమెంట్‌లో 4వ స్థానంలో నిలిచిన తోటి భారత జంట ఏక్తా భ్యాన్ మరియు ఉషాబాహెన్ రామ్‌జీభాయ్ రాథోడ్‌లపై 3-1 తేడాతో విజయం సాధించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అయితే, వారు ఆ ఫామ్‌ను నిలబెట్టుకోలేకపోయారు. దక్షిణ కొరియా-థాయ్ ద్వయంతో జరిగిన వరుస గేమ్‌లలో వారి తదుపరి రెండు మ్యాచ్‌లను ఓడిపోయారు. కానీ, వారు తిరిగి విజేత ఫామ్‌లోకి వచ్చి, పతకాన్ని నిర్ధారించడానికి తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో కజకిస్తాన్ జోడీ అలెగ్జాండ్రా స్టెపనోవా-యకటెరినా ఫెడోరెంకోను ఓడించారు. దీనితో, భారత బృందం ఐదు కాంస్య పతకాలతో టోర్నమెంట్‌ను ముగించింది, ఇది భారతదేశం ఒకే ఎడిషన్‌లో ఇప్పటివరకు గెలుచుకున్న అత్యధిక పతకాలు కూడా.



# జపాన్ ఓపెన్ గెలుచుకున్న రాణిగా లేలా

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ 2025 కిరీటాన్నిలేలా ఫెర్నా ఒడెజ్ దక్కించుకుంది. టెరెజా వాలెంటోవాను ఓడించి లేలా ఈ టైటిల్ గెలుచుకుంది. ఆదివారం జరిగిన జపాన్ ఓపెన్ ఫైనల్లో కెనడాకు చెందిన లేలా ఫెర్నాండెజ్ 6-0, 5-7, 6-3 తేడాతో చెక్ టీనేజర్ టెరెజా వాలెంటోవాను ఓడించి ఈ ఏడాది తన రెండో టైటిల్‌ను గెలుచుకుంది. రెండవ సెట్ కు ముందు జరిగిన మార్పు చూసి వాలెంటోవా షాక్ కు గురైనట్లు అనిపించింది. కానీ ఆమె ముందుకు వచ్చి మ్యాచ్ ను సమం చేసింది. మూడో సెట్‌లో ఫెర్నాండెజ్ తిరిగి పైచేయి సాధించింది, ఆమె ప్రత్యర్థి నెట్‌లోకి సర్వీస్ రిటర్న్ కొట్టడంతో విజయాన్ని ఖాయం చేసు కుంది. ఇక ప్రపంచ 27వ ర్యాంక్ క్రీడాకారిణి లేలా జూలైలో వాషింగ్టన్‌లో జరిగిన డిసి ఓపెన్‌లో తన విజయాన్ని కొనసాగించింది. ఒసాకాలో క్వాలిఫైయర్ వాలెంటోవాను ఓడిం చిన తర్వాత మరో టోర్నమెంట్ విజయంతో తన సత్తా చాటింది. 23 ఏళ్ల ఫెర్నాండెజ్ కెరీర్ లో ఇది ఐదవటైటిల్ మరియు ఒకే సంవత్స రంలో రెండుసార్లు గెలవడం ఇదే మొదటిసారి. ఫెర్నాండెజ్ వచ్చే వారం టోక్యోలో జరిగే పాన్ పసిఫిక్ ఓపెన్‌లో పోటీ పడనుంది, అక్కడ ఆమె తొలి రౌండ్‌లో తోటి కెనడియన్ విక్టోరియా ఎంబోకోతో తలపడనుంది. కాగా జపాన్ ఓపెన్‌లో టాప్ సీడ్, మాజీ ప్రపంచ నంబర్ వన్ నవోమి ఒసాకా, కాలి గాయం నుంచి కోలుకోకపోవడంతో క్వార్టర్ ఫైనల్‌కు ముందే నిష్క్రమించింది.

# భారత్ స్టార్ తన్వీ ఓటమి.. రన్నరప్‌తో సరి



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ బ్యాడ్మింటన్ స్టార్ తన్వి శర్మ ఓటమి చవిచూసింది. తన్వీ శర్మ థాయ్‌లాండ్‌కు చెందిన అన్యపత్ ఫిచిత్‌ప్రీచాసక్ చేతిలో ఓడి 17 ఏళ్ల తర్వాత బాలికల సింగిల్స్‌లో రన్నరప్‌కే పరిమితమైంది. గౌహతిలో ఆదివారం జరిగిన ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో తన్వి శర్మ చివరిలో తడబడింది. కేవలం 28 నిమిషాలు మాత్రమే జరిగిన ఈ మ్యాచ్‌లో 16 ఏళ్ల టాప్ సీడ్ థాయిలాండ్‌కు చెందిన అన్యాపట్ ఫిచిట్ప్రీచాసక్ చేతిలో 7-15, 12-15 స్కోరుతో పరాజయం పాలయింది. అయితే సైనా నెహ్వాల్, అపర్ణ పోపట్ తర్వాత బాలికల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకున్న మూడవ భారతీయ మహిళగా తన్వి నిలిచింది. మొదటి సెట్‌ను 7-15తో కోల్పోయిన తర్వాత, తన్వి రెండవ గేమ్‌లో నియంత్రణ సాధించి, 8-5తో మూడు పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగించింది. కానీ ప్రత్యర్థి నుండి అనవసర తప్పిదాలతో స్కోరును 8 ఆల్ తో సమం చేసింది. అంతకుముందు, తన్వి సెమీఫైనల్లో చైనాకు చెందిన లియు సి యాను 15-11, 15-9 తేడాతో ఓడించి అసాధారణ ప్రదర్శనను ప్రదర్శించింది. తన్వి రజత పతకం సాధించడం ద్వారా ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో మహిళల సింగిల్స్‌లో భారత్ 17 సంవత్సరాల పతకాల కరువుకు ముగింపు పలికింది. కాగా చైనాకు చెందిన టాన్ కే జువాన్ 15-13, 19-17 తేడాతో మలేషియాకు చెందిన నోరాకిలా మైసారాపై విజయం సాధించి బాలికల డబుల్స్ కిరీటాన్ని గెలుచుకుంది.

# వన్డే విజేతల్లో టాప్ ఆస్ట్రేలియా
## నంబర్ టుగా టీమిండియా



**న్యూఢిల్లీ:** వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన దేశాల జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. భారత్ ఈ జాబితాలో 2వ స్థానంలో, పాకిస్థాన్ 3వ స్థానంలో ఉన్నాయి. వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన టాప్-5 దేశాల జాబితాలో ఆస్ట్రేలియా మొదటి స్థానంలో ఉంది. 2000వ దశకంలో ఆస్ట్రేలియా వన్డే క్రికెట్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యాన్ని చెలాయించింది. ఆస్ట్రేలియా ఇప్పటివరకు 1,016 వన్డేలు ఆడగా, వాటిలో 615 మ్యాచ్‌ల్లో విజయం సాధించి మరో 357 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌లను అత్యధికంగా గెలిచిన రికార్డు కూడా ఆస్ట్రేలియా పేరు మీదే ఉంది. ఇప్పటివరకు ఆ జట్టు 6 సార్లు వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. ఇక వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధిక మ్యాచ్‌లు 567 విజయాలతో టీమిండియా 2వ స్థానంలో ఉంది. భారత్ ఇప్పటివరకు 1,066 వన్డే మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 567 మ్యాచ్‌లలో విజయం సాధించగా, 445 మ్యాచ్‌లలో ఓటమి చవిచూసింది. భరత్ 2 సార్లు వన్డే వరల్డ్ కప్‌లను (1983, 2011లో) గెలుచుకుంది. అలాగే 521 వన్డేలు గెలిచి పాకిస్థాన్ 3వ స్థానంలో ఉంది. పాక్ ఇప్పటివరకు 990 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 521 మ్యాచ్‌లలో విజయం సాధించి, 439 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. పాకిస్థాన్ 1992లో ఒకసారి వన్డే వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధికంగా 434 విజయాలతో శ్రీలంక 4వ స్థానంలో ఉంది. లంక ఇప్పటివరకు 937 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 434 మ్యాచ్‌ల్లో విజయం సాధించి, మరో 456 మ్యాచ్‌లలో ఓటమి ఎదుర్కొంది. శ్రీలంక 1996లో తమ మొదటి, ఏకైక వన్డే వరల్డ్ కప్ ట్రోఫీని గెలుచుకుంది. టాప్ 5 జాబితాలో చివరిగా 429 వన్డే విజయాలతో వెస్టిండీస్ 5వ స్థానంలో ఉంది. ఈ జట్టు ఇప్పటివరకు 891 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 429 మ్యాచ్‌లలో విజయం సాధించి, 420 మ్యాచ్‌లలో ఓటమి చెందింది. వెస్టిండీస్ వన్డే వరల్డ్ కప్ మొదటి రెండు ఎడిషన్‌లు అయిన 1975, 1979లలో వరల్డ్ కప్‌లను గెలుచుకుంది.



# తొలి వన్డేలో భారత్ ఫ్లాప్
## శుభమన్, రోహిత్. కోహ్లీ విఫలం.. ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** భారీ అంచనాలతో అస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియా ఓటమితో ప్రారంభించింది. వర్షం అంతరాయం నడుమ పెర్త్‌లో ఆదివారం జరిగిన తొలి వన్డేలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఆసీస్ 7 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. ఈ విజయంతో మూడువన్డేల సిరీస్‌లో 1-0తో కంగారూ టీమ్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ వర్షం అంతరాయాల నడుమ జరుగుతున్న తొలి వన్డేలో భారత్ ఇన్నింగ్స్ తడబడుతూ మొదలైంది. ఆరంభంలోనే హేజిల్‌వుడ్ రోహిత్ శర్మ(8)ను ఔట్ చేసి ఆసీస్‌కు బ్రేకిచ్చాడు. క్రీజులో కుదురుకునేలా కనిపించిన విరాట్ కోహ్లీ(0)ని మిచెల్ స్టార్క్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(10) శ్రేయాస్ అయ్యార్(11)లు సైతం విఫలమయ్యారు. 45 కే నాలుగు వికెట్లు పడిన దశలో కేఎల్ రాహుల్(38), అక్షర్ పటేల్(31) ఆపద్బాదంవుల పాత్ర పోషించారు. కంగారూ పేస్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్న అక్షర్‌ను కుహ్నెమాన్ ఔట్ చేయగా భారత్ మరింత కష్టాల్లో పడింది. అయితే. వాషింగ్టన్ సుందర్(10), నితిశ్ కుమార్ (19 నాటౌట్)ల జతగా జట్టు స్కోర్ 120 దాటించారు. రాహుల్. టెయిలెండర్లు విఫలమవ్వడంతో 26 ఓవర్లలో భారత్ 9 వికెట్లు కోల్పోయి 131 రన్స్ కొట్టింది. ఇక వర్షం అంతరాయంతో డక్‌వర్త్ పద్ధతిన ఆస్ట్రేలియా లక్ష్యాన్ని 26 ఓవర్లలో 131గా నిర్ణయించారు. స్వల్ప ఛేదనలో బరిలోకి దిగిన డేంజరస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను (8) రెండో ఓవర్లో అర్షదీప్ సింగ్ ఔట్ చేశాడు. దాంతో 10 పరుగులకే ఆసీస్ తొలి వికెట్ పడింది. అనంతరం కెప్టెన్ మిచెల్ మార్ష్(46 నాటౌట్), మాథ్యూ షార్ట్(8) ఇన్నింగ్స్ నిర్మించి జట్టు స్కోర్ 40 దాటించారు. థర్డ్ మ్యాన్‌లో రోహిత్ చేతికి సులువైన క్యాచ్ ఇచ్చాడు. దాంతో 44 వద్ద కంగారూ టీమ్ రెండో వికెట్ కోల్పోయింది. మార్ష్ జతగా ఫిలిప్పే బౌండరీలతో చెలరేగాడు. దాంతో ఆసీస్ స్కోర్‌బోర్డు పరుగులు తీసింది. మూడో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని సుందర్ విడదీశాడు. అప్పటికే ఆస్ట్రేలియా పటిష్ట స్థితిలోనే ఉంది. ఆ తర్వాత వచ్చిన మ్యాట్ రెన్‌షా (21 నాటౌట్) సైతం దంచగా, 21.1 ఓవర్లోనే ఆసీస్ విజయం సాధించింది.



# 186 లగ్జరీ కార్లు.. రూ.21కోట్ల డిస్కౌంట్లు
## జైన్ సామాజికవర్గ 'జీటో' బృహత్తర కార్యాచరణ

**అహ్మదాబాద్, అక్టోబరు 19:** వ్యాపార మెళుకువల్లో ఆరితేరిన వారుగా పేరున్న జైన సామాజిక వర్గం ఒకేసారి 186 లగ్జరీ కార్లు కొనుగోలుచేసి 21 కోట్ల డిస్కౌంట్‌ను కూడా సొంతంచేసుకుంది. జీటోగా పిలుచుకునే జైన్ ఇంటర్నేషనల్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంఘంలోని 65 వేలమంది సభ్యులకు ఈ కార్లను డెలివరీచేసింది. జీటో ఉపాధ్యక్షుడు హిమాంశు షా మాట్లాడుతూ తమ సంఘ చరిత్రంలో ఇదే అతిపెద్ద డీల్ అని లగ్జరీ బ్రాండ్లలో బిఎం డబ్ల్యు, మెర్సిడిస్ బెంజ్ వంటి కంపెనీల డీలర్లతోకూడా సంప్రదింపులు జరిపి డిస్కౌంట్ సాధించగలిగామని చెప్పారు. గుజరాత్‌లోని జైనులే లగ్జరీ కార్లు ఎక్కువ కొనుగోలుచేసినట్లు



హిమాంశు చెప్పారు. కార్లు అన్నీ కూడా 60 లక్షలనుంచి 1.3 కోట్లఖరీదుతో ఉన్నాయన్నారు. జనవరి జూన్‌మధ్యకాలంలోనే ఈ కార్లను అందరికీ అప్పగించామన్నారు. ఈ డీల్‌ద్వారా తమ సభ్యులందరికీ 21 కోట్ల రూపాయల విలువైన డిస్కౌంట్లు అందాయన్నారు. సంఘ సభ్యుడు నితిన్‌జైన్ మాట్లాడుతూ జీటో సభ్యులంతా ఈ డీల్‌ను చెప్పినపుడు ఈ ప్రతిపాదనలు తెచ్చామన్నారు. వెనువెంటనే డిస్కౌంట్లను కూడా కంపెనీలు ఆఫర్‌చేయడంతో జీటో సభ్యులు కొనుగోళ్లుప్రారంభించారన్నారు. మొత్తం 186 కార్లు కొనుగోలుచేసి 21 కోట్లు ఆదాచేసామన్నారు. ప్రతిసభ్యుడు సగటున 8 లక్షలనుంచి 17 లక్షల రూపాయలవరకూ ఆదాచేసుకోగలిగారని చెపుతున్నారు. ఆటోమొబైల్‌లోమెగా డీల్‌చేసిన జీటో ఇపుడు ఆభరణాల కొనుగోళ్లలో కూడా తమ సంఘ సభ్యులకు ఇదేవిధమైన సాయం అందించాలనినిర్ణయించింది. జ్యూయెలరీ, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లోకూడా కొత్త కార్యాచరణను 'ఉత్సవ్' పేరిట ప్రారంభిస్తున్నట్లు హిమాంశుషా చెప్పారు.

## ఆర్బీఎల్ బ్యాంకులో
# ఎమిరేట్స్ ఎన్బీడీకి 60% వాటా

**ముంబయి, అక్టోబరు 19:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌బిడి పిజెఎస్‌సి ఆర్బీఎల్ బ్యాంకులో 60శాతం వాటాను కొనుగోలుచేస్తుండటంతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టి ఈసారి మరింతపెరుగుతుందన్న అంచనాలున్నాయి. మిడ్‌సైజ్ బ్యాంకరు ఇపుడు దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో




ఒకటిగా నిలుస్తోంది. ఈ నిధుల సమీకరణతో ఆర్బీఎల్‌బ్యాంకు కార్పొరేట్ రుణపరపతిపైనా దృష్టిపెడుతోంది. ఇపుడు తాజాగా వెల్త్‌మేనేజ్‌మెంట్ బిజినెస్ లోకి కూడా వస్తోంది. అలాగే రిటైల్‌రుణపరపతిని మరింత పెంచుకోవాలనిచూస్తోంది. అలాగే మధ్యప్రాచ్య మార్కెట్‌ను కూడా రాబట్టుకునేదిశగా డిజిటల్‌టెక్నాలజీని అప్‌గ్రేడ్‌చేస్తోంది. ప్రస్తుతం మిడ్‌సైజ్‌బ్యాంక్‌గా ఉన్న తాము రానున్న కాలంలో మెగాబ్యాంకుల్లో ఒకటిగా అవతరిస్తామని ఎండిసిఇఒ సుబ్రహ్మణియకుమార్ అన్నారు. బ్యాంకు పంపిణీకేంద్రాలుకూడా ఇపుడు రెట్టింపు అవుతాయని డిపాజిట్లసేకరణను కూడా పెంచుకోగలుగుతామని అన్నారు. ఇప్పటివరకూ బ్యాంకుశాఖలు లేని ప్రాంతాలకుసైతం విస్తరించాలన్నప్రణాళిక ఉందని డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా వృద్ధిచేసి వెల్త్‌మేనేజ్‌మెంట్ విభాగంలో కూడా వృద్ధిచెందేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఇపుడు ఎన్‌బిడి ఎమిరేట్స్‌సంస్థ పెట్టుబడులతో బ్యాంకు కార్పొరేట్ బ్యాంకింగ్ ఉనికి మరింత విస్తరించగలదన్నారు. అంతేకాకుండా హైరేటెడ్ కార్పొరేట్స్‌కు రుణపరపతిని అందించగలమన్న ధీమాను వ్యక్తంచేసారు.

**వాణిజ్యం**



## ట్యారిఫ్‌ల కారణంగా ఇతర 24 దేశాలపై
# 'భారత్' ఫోకస్
## 6నెలల్లోనే 129.3 బిలియన్ డాలర్ల ఎగుమతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** భారత్ ఎగుమతిదారులు 24 దేశాల్లో తమతమ ఎగుమతులను పెంచుకోగలిగారు. మొదటి ఆరునెలల కాలంలో ఈ ఏడాది అమెరికాకు షిప్‌మెంట్లు తగ్గినప్పటికీ ఇతర దేశాలపై దృష్టిపెట్టారు. దీనితో కొరియా,యుఎఇ, జర్మనీ, టోగో, ఈజిప్టు, వియత్నాం, ఇరాక్,మెక్సికో, రష్యా, కెన్యా, నైజీరియా, కెనడా, పోలండ్, శ్రీలంక, ఓమన్, థాయిలాండ్, బంగ్లాదేశ్, బ్రెజిల్, బెల్జియం, ఇటలీ, టాంజానియా దేశాలకు ఎగుమతులు పెరిగాయి. ఈ 24దేశాలకు 129.3 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఏప్రిల్‌సెప్టెంబరు మధ్యకాలంలనే గత ఏడాదితోపోలిస్తే 59శాతం వాటాతో ఎగుమతులుజరిగినట్లు వాణిజ్యశాఖ అధికారులు చెపుతున్నారు. 30.2శాతం పెరిగి ఈ ఏడాది 220.12 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. దిగుమతులు కూడా 4.53శాతంపెరిగి 375.11 బిలియన్ డాలర్లకు చేరింది. దీనితో వాణిజ్యలోటు కూడా 154.99 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆరుదేశాలకు ఎగుమతులు మాత్రం ప్రతికూలంగా ఉన్నాయి. ఈ దేశాల్లో 27శాతం వాటాతో ఎగుమతులుంటాయి. అంటే 60.3బిలియన్ డాలర్లవరకూ ఉంటాయని వాణిజ్య గణాంకాలు చెపుతున్నాయి. సుంకాల దెబ్బకు అమెరికా ఎగుమతులు భారీగా తగ్గిపోయాయి. ఆఫ్రికా, లాటిన్ అమెరికా,మధ్యప్రాచ్యదేశాలవైపు ఇపుడు ఫోకస్ పెరుగుతోంది. భారత వాణిజ్య ఎగుమతులు అమెరికాకు 11.93శాతం క్షీణించి 5.46 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.50శాతం ట్యారిఫ్‌లవల్లనే ప్రతికూల వృద్ధి ఉంది. అమెరికా విధించిన సుంకాలపై రెండుదేశాలమధ్య చర్చలు జరుగుతున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం కృషిచేస్తున్న భారత్ రెండువైపులా వాణిజ్యం పెరగాలన్న లక్ష్యంతో ఉంది. 2024-25నుంచి కూడా అమెరికా భారత్‌కు అతిపెద్ద వాణిజ్యభాగస్వామిగా ఉంది.

# 800 మిలియన్ డాలర్ల సమీకరణకు మీషో




**ముంబయి, అక్టోబరు 19:** ఈకామర్స్‌సంస్థ మీషో సవరించిన ఐపిఒ ముసాయిదాను సెబీకీ మళ్లీ దరఖాస్తుచేసింది. డిసెంబరులో పబ్లిక్ లిస్టింగ్‌కు వస్తున్న కంపెనీ తాజా డిఆర్‌హెచ్‌పిని సెబీకి నివేదించింది. 700 మిలియన్ డాలర్లనుంచి 800 మిలియన్ డాలర్లను సేకరించాలని నిర్ణఇంచింది. వీటిలోప్రైమరీ సేల్ 500 మిలియన్ డాలర్లుగా ఉంది. కంపెనీ ఈక్విటీ నిర్మాణక్రమం, వివరాలు, ప్రస్తుత వాటాదారుల పాల్గొంటున్న వైనం వారి వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్‌లో విక్రయం వంటి పూర్తి వివరాలనునివేదించింది. మీషోలో ఎలివేషన్ క్యాపిటల్; పీక్ ఎక్స్‌వి పార్టనర్స్, వెంచర్ హైవేలు భాగస్వాములుగా ఉన్నాయి. మీషో సహభాగస్వాములు విదిత్ ఆత్రే, సంజీవ్ బర్న్‌వాల్ ప్రమోటర్లుగా ఉన్నారు. ఈ ఐపిఒతో వారి వాటాలను కూడా తగ్గించుకోనున్నారు. జులైలో రహస్యపద్ధతిలో ఫైలింగ్‌చేసిన దరఖాస్తును ప్రైమరి ఇష్యూలో కేవలం 500 మిలియన్ డాలర్లుగాపేర్కొన్నారు. మళ్లీ రివైజ్‌చేసిన డిఆర్‌హెచ్‌పిలో మొత్తం 800 మిలియన్ డాలర్లవరకూ సమీకరించాలనినిర్ణయించారు. ఎలివేషన్ క్యాపిటల్‌కు 14శాతం వాటా ఉంది. పీక్ ఎక్స్‌వి పార్టనర్స 13.2శాతం వాటా ఉంది. ఇతరత్రా టాప్ ఇన్వెస్టర్లు సాఫ్ట్‌బ్యాంక్, ప్రోసస్, వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్, ఫిడిలిటీ వంటివికూడా పెట్టుబడులుపెట్టాయి.



## ధన్‌తేరాస్ రోజున లక్షకుపైగా
# చిన్నకార్ల డెలివరీలు!

**ముంబయి, అక్టోబరు 19:** ధన్‌తేరస్ పుణ్యమా అని ఒక్కరోజులోనే ఆటోమొబైల్ ఉత్పత్తిదారులు పంపిణీదారులు డీలర్లు లక్షకుపైగా కార్లు డెలివరీ ఇచ్చారు. జీఎస్టీ రేట్ కట్స్‌తోసహా పండుగ డిమాండ్‌పెరగడంతో చిన్నకార్ల కొనుగోళ్లు అనుకోకుండానే పెరిగాయి. ఆదివారం ఒక్కరోజే లక్షకుపైగా డెలివరీ ఇచ్చినట్లు ఆటోమొబైల్ డీలర్లు చెపుతున్నారు. పసిడి విక్రయాలు కూడా రేట్లతో భారీగాపడిపోయాయి. ధరలు 65శాతం కంటే ఎక్కువ పెరిగాయి. పదిగ్రాములు 1.35 లక్షలరూపాయలు పలికింది. దీనితో ధరలు పెరగడంతో బంగారం కంటే తేలికపాటి ఆభరణాలు, వెండి ఆభరణాల కొనుగోలుకే మొగ్గుచూపించారు. ఈ ఫోకస్ అంతా ఆటోమొబైల్‌పై పడింది. మారుతిసుజుకి అయితే 41 వేలు డెలివరీ ఇచ్చింది. మొత్తం ఈసారి ధన్‌తేరస్‌కు 51వేల యూనిట్లు డెలివరీ ఇచ్చామని చెప్పారు. ఇక హుండై మోటార్స్ కూడా ధన్‌తేరస్ రోజున 14 వేల యూనిట్లు అమ్మినట్లు చెపుతున్నది. ఇదే తరహాలో ఇతర కంపెనీల్లోకూడా డెలివరీలు ఉన్నట్లు ఆటోమొబైల్ ఉత్పత్తిదారులు చెపుతున్నారు. గత ఏడాది ధన్‌తేరస్‌తో పోలిస్తే ఈసారి అమ్మకాలు గణనీయంగా ఉన్నాయని, దీనికంతటికీ కారణం కొంత వెండిబంగారం ధరలు పెరగడమేనని డీలర్లు సైతం అంగీకరిస్తున్నారు.

# మధ్యాహ్నం 1.45 నుంచి 2.45 వరకూ ముహూర్త ట్రేడింగ్
## బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో ఇన్వెస్టర్లు, ట్రేడర్లకు బిగ్ అలర్ట్



**ముంబయి, అక్టోబరు 19:** దీపావళిరోజు సెలవు దినం అయినా కూడా స్టాక్‌మార్కెట్ తెరిచే ఉంటుంది. ఈరోజే మార్కెట్‌లో సంవాత్ ట్రేడింగ్ జరుగుతుంది. దీన్నే ముహర్తట్రేడింగ్ అనికూడా భావిస్తారు. అనేకమంది ట్రేడర్లు ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈనెల 21వ తేదీ మంగళవారం ముహూర్త ట్రేడింగ్ జరుగుతుంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు దీపావళికోసం మార్కెట్ సెలవులు, ముహూర్తట్రేడింగ్ షెడ్యూలు ప్రకటించాయి. ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం దీపావళి జరుపుకుంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. స్టాక్ మార్కెట్‌లోప్రతి ఏటా దీపావళిరోజు ముహూర్తట్రేడింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం 1.45నుంచి 2.45 వరకూ ఈ ముహూర్తట్రేడింగ్ జరుగుతుంది. బిఎస్ఇ వివరాలప్రకారం లక్ష్మీపూజసందర్భంగా మార్కెట్ మూసివేస్తారు. 22 బుధవారం కూడా ట్రేడింగ్‌నిలిపివేస్తారు. ముహూర్తపుట్రేడింగ్ కొత్త ఆర్థికసంవత్సరం (సంవత్ 2082) ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ వేళల్లో ఇన్వెస్టర్లు కొత్తపెట్టుబడులు ప్రారంభిస్తారు. ప్రతి ఏడాది తరహాలోనే ఈక్విటీ, ఫ్యూచర్స్, ఆప్షన్స్, కరెన్సీ, కమోడిటీ డెరివేటివ్స్ విభాగాల్లో ట్రేడింగ్ అనుమతించినట్లు మార్కెట్ వర్గాలుతెలిపాయి. ముహూర్తట్రేడింగ్ సెషన్‌లోజరిగే ట్రేడ్‌లు అన్నీ సర్వసాధారణంగానే జరుగుతాయి. దీపావళి పండుగ సందర్భంగా సానుకూల సెంటిమెంట్, పండుగ ఉత్సాహం మార్కెట్‌వృద్ధికి దోహదంచేస్తుందని నిపుణులు చెపుతున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# వాడపల్లి వెంకన్న కు ప్రారంభమైన అష్టోత్తర పూజలు

## - వెంకన్నను దర్శించుకున్న ఆర్డిఓ పి శ్రీకర్ దంపతులు
## - స్వామివారి ఒక్కరోజు ఆదాయం. రూ,6.15 లక్షలు



**ఆత్రేయపురం , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమలగావాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం అష్టోత్తరపూజలు నిర్వహించే భక్తులు, సాధారణ భక్తులతో కిక్కిరిసిపోయింది. ఏడు వారాల నోము పూర్తయిన భక్తులు స్వామివారి వసంత మండపంలో అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం గోపూజ బాల భోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహిం చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆర్డీవో. పి.శ్రీకర్ దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు, దేవ స్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనం తరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, జూనియర్ అసిస్టెంట్ వై శ్రీను, అర్చకులు శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలమూరు మండలం,చొప్పెల్ల చెందిన తోట సూరిబాబు, నాగలక్ష్మి, దంపతులు వారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారిని దర్శించుకుని నిత్యాన్నదాన పథకానికి రూ. 50,116లు. విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సీనియర్ అసిస్టెంట్ వర్మ శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.స్వామివారికి వివిధ సేవలద్వారా రూ,6,15 ,732లు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.



# పరిశ్రమల కోసం సేకరించిన భూములు రైతులకు తిరిగి ఇవ్వడం దేశంలోనే ప్రథమం

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం..కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్



**యు.కొత్తపల్లి , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :**
పరిశ్రమల కోసం సేకరించిన భూములలో రైతులకు తిరిగి ఇవ్వడం దేశంలోనే ప్రథమం అని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పొన్నాడ శివారు కోనపాపేటలో జనసేన పార్టీ నాయకుడు పెండెం దొరబాబు ఆధ్వర్యంలో ఎస్ఇజడ్ రైతులు పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాకినాడ స్పెషల్ ఎకనామిక్ జోన్( కె ఎస్ ఈ జెడ్)కు సేకరించిన భూముల్లో అవార్డు ప్రకటించిన భూములలో 2180 ఎకరాలను తిరిగి రైతులకు తిరిగి ఇవ్వడంపై కూటమి ప్రభుత్వం యొక్క ఉదారతకు నిదర్శనమన్నారు. ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ప్రచారంలో భాగంగా రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యలు ఉచిత రిజిస్ట్రేషన్ తో తొలగిపోతాయన్నారు.

ఇది కూటమి ప్రభుత్వం విజయంగా అభివర్ణించారు. పెండం దొరబాబు మాట్లాడుతూ ఇంతకు ముందు కొన్ని పార్టీ లు అధికారంలోకి వచ్చిన రైతుల భూములను తిరిగి ఇవ్వడంలో విఫలమయ్యాయి అన్నారు. రైతుల భూముల విషయంలో ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చేసిన కృషి అమో ఘం అన్నారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ఆయన నిబద్ధతకు నిదర్శ నం అన్నారు. కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు మురాలశెట్టి సునీల్, జ్యోతుల శ్రీనివాస్, పలువురు జనసేన నాయకులు, కేఎస్ఇజెడ్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఉప్పాడ సెంటర్ నుండి కాకినాడ వెళ్లే మార్గం రోడ్డు విస్తరణ చేయాలి



**పిఠాపురం , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )**
పిఠాపురం పట్టణం 54 గ్రామాల కూడలి కావున ప్రతినిత్యం ప్రజలు పిఠాపురం పట్టణానికి చేరుకొని వారి వారి కుటుంబాలు అవసరాలు నిమిత్తం ,వచ్చి వెళ్లే ప్రజలు పట్టణం నందు రోడ్డుకు ఇరువైపులా వీధి వ్యాపారస్తులు, తోపెళ్ళ బళ్ళతో వ్యాపారం మరియు వివిధ రకాల వ్యాపారాలు , రోడ్డుకు ఇరువైపులా కొనసాగిస్తున్న పి ద ప. సైకిళ్ళు ఆటోలు. చిన్న కార్లు. బస్సులు తిరిగాడే ఈ రహదారి. మరియు రైల్వే స్టేషన్ కి వెళ్లే మార్గము కనుక నిత్యము రద్దీగ ఉండుట వలన ప్రజలు తీవ్ర .ఇబ్బందులకు ,గురవుతున్నామని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పిఠాపురం నందు ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం, ఆర్ ఆర్ బి హెచ్ ప్రభుత్వ పాఠశాల నుండి కాకినాడ వెళ్లే మార్గంలో రోడ్డు విరువైపులా ఆక్రమాలకు గురవుట వలన. ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు విస్తరణ పేరుతో పిఠాపురం మహారాజా వారు విద్యాభివృద్ధి కోసం దానం చేసిన, పాఠశాల, క్రీడా స్థలాన్ని ప్రభుత్వ అధికారులు విద్యాశాఖ అధికారులు బెదిరించి స్వాధీనం చేసుకుని గత పది సంవత్సరాల నుండి, రోడ్డు విస్తరణ చేపట్టకుండా, అంబేద్కర్ సెంటర్ నందు స్థలం రోడ్డు పక్కన, ఆటో స్టాండ్, లారీ స్టాండ్లు, బడ్డి దుకాణాలు, చేపల బజార్లు, అనేక రకాలుగా ఇతరులకు దారా దత్తం చేశారు,

ప్రైవేటు స్థలం యాజమాన్యం రోడ్డుకు మధ్యలో ఉన్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబందిత అధికారులు రోడ్డు విస్తరణ చేపట్టాలని, లేని పక్షంలోప్రభుత్వ పాఠశాలలకు తిరిగి అప్పగించ గలరని కోరుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల పూర్వ విద్యార్థి మన ఊరు మన బాధ్యత అధ్యక్షులు, కొండేపూడి శంకర్రావు వార్త ప్రతినిధికి లేఖ ద్వారా తెలియపరిచారు.

# పర్యావరణహితముగా దీపావళిని జరుపుకోవాలి : కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**కోనసీమ బ్యూరో , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :**
నేడు ఆనందకరమైన దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా కోనసీమ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హృదయ పూర్వక దీపావళి శుభాకాం క్షలు తెలిపారు. పర్యావరణహితముగా దీపావళి జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. దీపావళి దివ్య కాంతులు అందరికీ శాంతి, శ్రేయస్సు మరియు ఆనందాన్ని తేవాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చీకటి పై కాంతి, చెడుపై మంచి మరియు అజ్ఞానంపై జ్ఞానం సాధిం చిన విజయానికి సంకేతం గా నిలుస్తుందన్నారు జీవిత మంటేనే చీకటివెలుగుల సమాహారమని, దీపావళి నేర్పేపాఠం ఇదేనన్నారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని వెలుగుల పం డుగ జిల్లా ప్రజల జీవితాల్లో వేల కాంతులు నింపాలని అభిలాషించారు.దీపావళి వెలుగులు చీకటి ఆలోచన లను నాశనం చేసి, సమా జంలోని చెడును నిర్మూ లిస్తూ, ఒకరికొకరు సహా యం చేసుకునే శక్తిని ఇంకా ఉత్సాహాన్ని ఇస్తాయన్నా రు.ఇలాంటి పండుగలు శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం మరియు మత సామరస్యంతో నిం డిన సమాజాన్ని నిర్మించడా నికి ఎంతో స్ఫూర్తిదాయకం గా నిలుస్తాయన్నారు.దీప కాంతులతో శోభాయ మానంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకొనే పండగన్నారు. భారత దేశం లో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉందని మనకు జీవన శైలిని నేర్పుతుందన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటామన్నారు.ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని దీపావళిని పర్యావరణహితంగా సంతోషంగా జరుపుకోవాలని మ రొక్కసారి కోనసీమ జిల్లా ప్రజానీకానికి జిల్లా కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నేడు రద్దు : ఎస్పీ బిందుమాధవ్



**కాకినాడ రూరల్ ,అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )**
సోమవారం దీపావళి పండుగ పురస్కరించుకుని ప్రభుత్వ సెలవు దినం కావడంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఆదివారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే అర్జీదారులు వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఆహార పదార్థాల తయారీ, అమ్మకాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య

**అంబాజీపేట , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :**
ఆహార పదార్థాల తయారీ, అమ్మకాలలో వ్యాపారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వై.రామయ్య సూచించారు. మండలంలోని మాచవరంకు చెందిన 13 మంది రోజువారి కూలీలు ఫుడ్ పాయిజన్కు గురై అంబాజీపేట మెడ్ యునైటెడ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.వీరులో కొంతమంది శనివారం రాత్రి డిశ్చార్జి కాగా మిగిలిన బాధితులను ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య ఆదివారం పరామర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటుగా నిర్వహిస్తున్న హోటల్స్, బేకరీ, చికిన్, కిరాణా షాపులతో పాటు ఇతర ఆహార పదార్థాల వెక్రయించే షాపులకు ప్రభుత్వం మంజూరు చేసే లైసెన్స్ పొంది ఉండాలని, అలా కాకుండా వ్యాపారాలు చేస్తే ఆ షాపులను సీజ్ చేస్తామన్నారు.అంతకు ముందు ఫుడ్ పాయిజన్ జరిగిన స్థానిక కాఫీ హోటల్ను తనిఖీ చేశారు.ఆ హోటల్లో ఉన్న మినపప్పు,పంచదార, ఉప్పు, మంచి నీటి శాంపుల్స్ లను సేకరించారు. వీటిని హైదరాబాద్,గుంటూరు ల్యాబ్లకు పరీక్షల నిమిత్తం పంపించనున్నామన్నారు. అక్కడి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫుడ్ పాయిజన్కు గురైన హోటల్ను సీజ్ చేసామని రామయ్య తెలిపారు. అలాగే హోటల్ పక్కన ఉన్న కిరాణా షాపు, చికిన్ షాపులను





తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో వారికి తగిన సూచనలు చేశారు. లైసెన్స్ లేని పక్షంలో తక్షణమే తీసుకోవాలని, లైసెన్సు లేని వ్యాపారులకు నోటీసు పంపిస్తామని, వారం రోజుల్లో లైసెన్స్ తీసుకోకపోతే దుకాణాలను సీజ్ చేస్తామని వ్యాపారస్తులకు సూచించారు. అలాగే అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ బి. అప్పారావు ఆధ్వర్యంలో చికెన్, మటన్ షాపులను తనిఖీ చేసి వ్యాపారులకు తగిన జాగ్రత్తలు సూచించారు.

**బాధితులను పరామర్శించిన వైసీపీ నాయకులు :**
కలుషిత ఆహారం తీసుకుని అస్వస్థకు గురై స్థానిక మెడ్ యునైటెడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైసీపీ నాయకులు పరామర్శించారు.

వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్,ఎంపీటీసీ మట్టా పార్వతి, పీకే రావు తదితరులు ఉన్నారు.

## దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట,అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )**
చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని, నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని,ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అభిలాషించారు. ప్రజలందరూ దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, పటాసులు, బాణాసంచా కాల్చే టప్పుడు జాగ్రత్తలు తీసు కొవాలని, ముఖ్యంగా చిన్నారులు బాణాచల్చాను కాల్చేటప్పుడు కుటుంబ సభ్యులు ,తల్లితండ్రులు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే నియోజవర్గ ప్రజలతో పాటు ఎన్డీఏ కూటమి శ్రేణులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## దీపావళి ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలి : కలెక్టర్ సగిలి సన్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )**
దీపావళి పండుగ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రజలకు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆకాక్షించారు. కాలుష్యం లేని దీపావళి, ఆనందమైన దీపావళిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా ప్రజలు హరిత టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రమాదాలకు గురి కాకుండా దీపావళి జరుపుకోవాలని కోరారు. దీపావళి పండుగ ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు, ఆనందం తీసుకురావాలని వాంచించారు.

# ములగపూడిలో అనధికార బాణసంచా దుకాణం..యదేచ్ఛగా విక్రయాలు



**కాకినాడ , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :**
రౌతులపూడి మండలంలోని ములగపూడిలో మరిడి తల్లి గుడి ఆవరణ వద్ద అనధికార బాణసంచా దుకాణం ఏర్పాటు చేశారు. ఎటువంటి తాత్కాలిక అనుమతులు లేకుండా టెంట్లు వేసి యదేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారు. ఒకపక్క అనుమతులు లేకుండా షాపులు నిర్వహించడం కానీ, నిల్వఉంచడం గాని చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు. అయినప్పటికీ ములగపూడిలో అనధికార షాపు తెరిచి గత రెండు రోజుల నుండి విక్రయాలు చేస్తున్నారు. అంతేకాకుండా వీరు నర్సీపట్నం ప్రాంతం నుండి భారీ స్థాయిలో బాణ సంచా తెచ్చి గ్రామంలో వేరువేరు ప్రాంతాల్లో నిల్వ చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# తాత్కాలిక పటాకుల షాపులను పరిశీలించిన ఆర్డీవో



**నిడదవోలు , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :**
కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుశ్మిత ఆదివారం నిడదవోలు పట్టణంలో ఏర్పాటు చేసిన ఎల్ఈ - 5 తాత్కాలిక పటాకుల లైసెన్స్ షాపులను తనిఖీ చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన తాత్కాలిక పటాకుల విక్రయ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక సదుపాయాలు, మరియు లైసెన్స్ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న విషయాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుశ్మిత మాట్లాడుతూ, పటాకుల దుకాణాల్లో భద్రతా చర్యలు తప్పని సరిగా పాటించాలని, అనుమతి లేని చోట పటాకుల విక్రయం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలి పారు. ప్రజలు కూడా సురక్షిత దూరం పాటిస్తూ పటాకులు కాల్చాలని సూచించారు.

# నేడు పిజిఆర్ఎస్ ఉండదు : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )**
దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 20వ తేదీ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిన కారణంగా, ఈ రోజు జిల్లా, డివిజన్, మండల, సచివాలయ స్థాయిలో నిర్వహించాల్సిన పబ్లిక్ గ్రీవెన్స్ అండ్ రీడ్రెసల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరగదని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులు, అభ్యర్థనలు, సూచనలు 1100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా లేదా meekosam .ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులో ఉంచడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# దీపావళి పండుగ కు భద్రత చర్యలు పాటించాలి : ఎస్ఐ పి.రాము



**ఆత్రేయపురం , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :**
దీపావళి పండుగ కులమత బేధాలు లేకుండా పిల్లలనుండి పెద్దల వరకు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ టపాసులు, బాణసంచా కాలిచేటప్పుడు, మంటలు, విద్యుత్ ప్రమాదాల నుంచి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ఆత్రేయపురం ఎస్ ఐ, పి, రాము అన్నారు.. ఆత్రేయపురం మండలంలోని 17 గ్రామాలలో ప్రజలకు హెచ్చరిక చేసారు. పెద్దలందరు తమ పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు దగ్గరుండి చూసుకోవాలని.అలాగే కాటన్ దుస్తులు ధరించడం, క్రాకర్స్ కాల్చేటప్పుడు కళ్ళకు దూరంగా ఉంచడం,కాళ్లకు ప్రత్యేకమైన జోళ్ళు, బూట్లు ధరించడం వంటి భద్రతాచర్యలు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.




# ఆనందోత్సవంతో దీపావళిని జరుపుకోవాలి

**- జిల్లా ప్రజలకు, సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ**



**కోనసీమ , అక్టోబర్ 19 (ప్రభాతవార్త ):** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. ప్రమాదాలకు తావు లేని ప్రశాంతమైన వాతావరణం మధ్యలో కుటుంబ సభ్యులందరి సమ క్షంలో ఆనందభరితంగా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ అన్నారు. జిల్లా ప్రజలకు, పోలీస్ అధికా రులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూత న ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షి తంగా జరుపుకోవాలన్నారు. చిన్న పిల్లలతో టపాసులు కాల్చే సమయం లో జాగ్రత్త వహిస్తూ, తల్లిదండ్రులు లేదా పెద్ద వారి పర్యవేక్షణ లో వారు ఉండేలా చూడాలన్నారు. అధిక శబ్దం కలిగిన బాణసంచాను కాల్చే సమయంలో తోటి వారికి ఇబ్బంది కలగకుండా బంధు మిత్రులు, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు. అనధికారికంగా బాణ సంచా నిల్వలు కలిగి ఉండటం వలన ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంది. కనుక అలాంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. మందు గుండు సామాను, బాణసంచా విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పద్ధతులను అవలంబించాలని, దుకాణ యజమానులు నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరం బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు. ప్రమాదాలు లేని దీపావళి జరుపుకోవడానికి ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు.










# వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**- స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.62.13 లక్షలు**



**ఆత్రేయపురం, అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఏడు శనివారం భక్తులు, బ్రహ్మోత్సవాలు ఆఖరి రోజు కావడంతో అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివార్ని దర్శించుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలి రావడంతో. మాడ వీధులన్నీ గోవింద నామస్మరణతో మర్మోగాయి. తెల్లవారు జామున సుప్రభాత సేవతో ప్రారంభమైన శ్రీవారి దర్శన, పూజా కార్యక్రమాలు.. రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుండి ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఆలయానికి నడిపినట్లు డీసీ చక్రధరరావు వెల్లడించారు. వచ్చిన భక్తులకు వికలాంగులకు వృద్ధులకు చంటి పిల్లలకు పాలు బిస్కెట్లు మజ్జిగ మంచి నీళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు దాదాపు 25వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. ఈరోజు ఈ క్షేత్రానికి దాదాపు 70 వేలమంది భక్తులు వచ్చినట్లు తెలిపారు. స్వామివారికి వివిధ సేవల ద్వారా సుమారు రూ 62,13,208లు ఆదాయం సమకూరినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. మరొక నెల రోజుల్లో అదనపు సౌకర్యాలు పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులోకి వస్తాయని ఈవో వెల్లడించారు. సాధారణ, సామాన్య భక్తులకు సైతం స్వామివారి దర్శనం సులభంగా అందించాలన్న ప్రధాన లక్ష్యంతో... స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు సహకారంతో



ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం నుండి ఎటువంటి అసౌక ర్యాలు కలగకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్. కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు. సూపెరడెంట్ పులపర్తి రాంబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కుమార్, నందిశ్వరుడు, నారాయణ, వర్మ, సిబ్బందితోపాటు వాలంటీర్ల, గ్రామసులు పర్యవేక్షణ చేసారు.

# కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"

**: ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్**



**కాకినాడ రూరల్ , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :** కాకినాడ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు తమ కట్టుబాటును తెలియజేస్తూ సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా పోలీస్ విభాగం తరపున మొక్కలు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ అడిషనల్ ఎస్పీ: ఎస్. శ్రీనివాసరావు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి కె.వి. సత్యనారాయణ ఇన్స్పెక్టర్లువి. కృష్ణ, టి. రామారావు ఆర్మ్డ్ రిజర్వ్ ఆర్ఐ ఎం.ఎన్. మూర్తి ఆర్మ్డ్ రిజర్వ్ ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరూ సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలి

**: కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )** ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా కుటుంబ సభ్యులతో సంతోషంగా దీపావళి పండగను జరుపుకోవాలని, జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు, పెద్దలతో మతాబులు కాల్చే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ఆనందంగా గడిపే సమయాన్ని విషాదంగా మార్చవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ విజ్ఞప్తి చేసారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఉద్యోగాల్లో జనసేనకు అన్యాయం

**ఎంపి కి పిర్యాదు చేసిన రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు నాగేశ్వరావు**



**శంఖవరం, అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరా, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలకు అనుబంధంగా రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నియమించిన ఉద్యోగాల్లో తమకు అన్యాయం జరిగిందని జనసేన పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల రైతు సేవా కేంద్రాల ధాన్యం కొనుగోలు సిబ్బంది నియామకాల్లో వివక్షాపూరితంగా వ్యవహరించారనీ, మొత్తం ఉద్యోగాలు అన్నింటిలోనూ తెలుగు దేశం పార్టీ వారినే నియమించు కున్నారనీ, కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన జనసేన పార్టీని విస్మరించి, వారికి ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపిస్తూ, తమకు కూడా ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని జనసైనికులు కోరుతున్నారు. ఈ మేరకు విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లె నాగేశ్వరరావు నేతృత్వంలో నియోజకవర్గంలోని కొంత మంది జన సైనికులు ఆదివారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి ఆయనకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 2024–2025 ఖరీఫ్, రబీ పంట కాలాలకు సంబందించి ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం 9, ప్రత్తిపాడు మండలం 13, శంఖవరం మండలం 4, రౌతులపూడి మండలం 7 చొప్పున మొత్తం 33 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 99 పోస్టులు అనగా టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఆపరేటర్, హెల్పర్ పోస్టుల్లో ఇప్పటికే సిబ్బందిని నియమించారనీ, వీరందరూ తెలుగు దేశం పార్టీ వారేనని ఎంపీకి వివరించారు. 33 కేంద్రాల్లో 99 పోస్టుల్లో మిత్రపక్షమైన జనసేన పార్టీకి ఎన్ని కేటాయిస్తారో తెలపాలని జన సైనికులు కోరారు.




# ఈనెల 22 నుండి కార్తీక మాసం ప్రారంభం

**- ర్యాలి లో నెలరోజులు పాటు ప్రత్యేక అభిషేకాలు : ఈఓ బి.రమణమూర్తి**



**ఆత్రేయపురం, అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :** స్వయంభుక్షేత్రంగా వేంచేసియున్న ర్యాలి శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాస మహెూత్సవాలు ఈనెల 22 నుండి నవంబర్ 20 వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి తెలియజేశారు. హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే శివరాధన కార్తీక మాసం నెలరోజులు అభిషేకాలు నిమిత్తం పూజారుసుము చెల్లించి రశీదు పొందిన భక్తులు పేరున వారి గోత్ర నామాలతో ప్రాతఃకాలార్చన అభిషేకములు జరుపబడునని తెలిపారు. నెల రోజులు అభిషేకం చేయించుకొన్న భక్తుల సహాయ సహకారలతో నవంబర్ 18 న ఉదయం నుండి శ్రీ స్వామి వారికి లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం నిర్వహిస్తామని, అభిషేకంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదము ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీ స్వామి వారి దేవస్థానం నందు రూ. 1000 . చెల్లించిన భక్తుని గోత్రనామాలతో ఒక రోజుకు పులిహెూర ప్రసాద వితరణ చేస్తామన్నారు. కార్తీక సోమవారాల తేదీలు 27, 03, 10, 17, కార్తీక పౌర్ణమి 05 తేదిన బుధవారం రాత్రి జ్వాలాతోరణ మహెూత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

# కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి

**- విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన జిల్లా పోలీసులు**




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19 ( ప్రభాతవార్త ) :** జిల్లా ప్రజలందరూ కాలుష్యరహిత దీపావళిని ( "ఎకో ఫ్రెండ్లీ అండ్ పొల్యూషన్ ఫ్రీ దివాళి ") సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్. ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా అంతట గల వివిధ స్కూల్, కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులతో తూర్పుగోదావరి జిల్లా పోలీసులు ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు.






Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps